

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

EDITOR: B.NAGENDRA 91 99488 14188,

APTEL
RNI No:/2023/87888

సంపుటి : 01 - సంచిక 156 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | శుక్రవారం 06- 9 - 2024 | పేజీలు : 8 | వెల - 2 | Digital Edition




# విజయవాడను తాకనున్న మరో ముప్పు

విజయవాడలో బుధవారం రాత్రి మరోసారి భారీ వర్షం కురిసింది. గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో ప్రజలు మళ్లీ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బుడమేటి వరద నిలకడగా ఉండగా, ఎగువ ప్రాంతాల నుంచి వరద వస్తే ఆందోళనకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. విజయవాడలో ఇప్పుడిప్పుడే కొంచెం వానలు తగ్గుముఖం పడుతున్నాయనుకుంటున్న నేపథ్యంలో బుధవారం రాత్రి మరోసారి భారీ వర్షం కురిసింది. గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో ప్రజలు మళ్లీ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రకాశం బ్యారేజీకి తగ్గిన వరద తాకిడి మరోసారి పెరిగింది. ప్రస్తుతం 1.91 లక్షల క్యూసెక్కుల వరద నీరు ఉంది. బుడమేటి వరద నిలకడగా ఉండగా, ఎగువ ప్రాంతాల నుంచి వరద వస్తే ఆందోళనకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. బుడమేటి కాల్వ మరమ్మత్తు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే బుడమేటికి పడిన గండ్లలో రెండు చోట్ల పూడ్చివేత పనులు పూర్తయినట్లు అధికారులు వివరించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నేడు మంత్రులు పర్యటించనున్నారు. బాధితులకు అందే సహాయ సహకారాలను మంత్రి నారాయణ పరిశీలించనున్నారు. బాధితులకు సాయం కోసం విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఇందిరా గాంధీ స్టేడియం నుంచి వరద ప్రభావిత ప్రాంతాలకు ఆహారాన్ని అధికారులు తరలిస్తున్న సంగతి తెలిసిందే.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అస్వస్థత..!



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. జ్వరం, తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. జ్వరంతోనే వరద ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పవన్ కుటుంబ సభ్యులు సైతం వైరల్ జ్వరాలతో బాధపడుతున్నట్లు తెలుస్తుంది.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైరల్ జ్వరం, తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్నారు. అస్వస్థతతో ఉన్నప్పటికీ ఉదయం తన నివాసంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ అధికారులతో సమావేశమయ్యారు. వరద పరిస్థితిపై సమీక్షించారు. వరద నీరు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలని, సూపర్ క్లోరినేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం, దోమల బెడద తీవ్రత ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేసుకొంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఏలేరు రిజర్వాయర్ కి వరద ముప్పుపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రివర్యులు వైద్యుల సూచనలు తీసుకొంటున్నారు. ఉప ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు సైతం వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు.

## 8 గంటలు రిస్క్ తీసుకుని 82 మందిని కాపాడిన సబ్ కలెక్టర్!



8 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి 82 మంది వరద బాధితులను కాపాడిన ఏపీ నూజివీడు సబ్ కలెక్టర్ భవానీ శంకరీపై ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రమాదానికి ఎదురొచ్చి తమను రక్షించిన కలెక్టర్‌కు ప్రజలు కృతజ్ఞతలు చెబుతున్నారు. భవానీ శంకరీ వీడియోలు వైరల్ అవుతున్నాయి. భారీ వర్షాలకు ఏపీలోని పలు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. విజయవాడ పరిసర ప్రాంతాలు నీట మునిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో రక్షణ చర్యల నేపథ్యంలో నేరుగా రంగంలోకి దిగిన నూజివీడు సబ్ కలెక్టర్ భవానీ శంకరీ.. 8 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి 82 మందిని కాపాడారు. విపత్కరమైన పరిస్థితుల్లో ధైర్యం చేసి తమ ప్రాణాలు కాపాడిన భవాని శంకరీపై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రమాదానికి ఎదురొచ్చి తమను రక్షించిన కలెక్టర్ కు ప్రజలు కృతజ్ఞతలు చెబుతున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఆమెను ప్రశంసించారు. నీటిలో శంకర్ చేపట్టిన పనులకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.

2లో



## వరద బాధితుల సహాయ చర్యలను సీఎంకు వివరించిన మంత్రి

రేపటి నుంచి నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తాం మంత్రి సంధ్యారాణి విజయవాడ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ ఐదు మంది పత్రిక విజయవాడ 18 19 20 డివిజన్లలో వరద బాధితులకు పునర్వాస కేంద్రాలలో మరియు ఇంటింటికి అందించే సహాయక చర్యలను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు వివరించిన మంత్రి సంధ్యారాణి అలాగే గురువారం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుఆదేశాలమేరకువిజయవాడలోని 18 వ డివిజన్లోపునరావాస కేంద్రం లోఉన్నవరదబాధితులకు వచ్చిన ఆహారాన్ని పరిశీలించిన మంత్రి సంధ్యా రాణి.కాలువల్లో మురుగు, రోడ్లపై చెత్త తొలగించాలని

2లో

## 39,481 కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్



2లో

## చెరువు కట్టల మరమ్మతులకు టెండర్లు: మంత్రి ఉత్తమ్

భారీ వర్షాల వల్ల తెగిపోయిన చెరువు కట్టలు, కాల్వల మరమ్మత్తుల కోసం వారం రోజుల్లో టెండర్లకు పిలవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. పాలనాపరమైన పర్మిషన్లు తీసుకుని శుక్రవారం ఉదయం లోగా టెండర్లు అప్‌లోడ్ చేయాలని సూచించారు.





## హైడ్రాతో మారిన హైదరాబాదీల ట్రెండ్!

హైడ్రా దెబ్బకు హైదరాబాదీల ట్రెండ్ మారిపోతుంది. ఇండ్లు కొనేవారికి చెరువుల ఫుల్‌ట్యాంక్ లెవల్, బఫర్ జోన్ల గురించి అవగాహన పెరిగింది. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోవడంతో లేక్ వ్యూ బదులు 'గార్డెన్ ఫేస్' అంటూ బిల్డర్లు ప్రచారం మొదలుపెట్టారు. హైడ్రా దెబ్బకు హైదరాబాదీల ట్రెండ్ మారిపోతుంది. నగరంలో ఇల్లు, అపార్ట్ మెంట్స్, ఫ్లాట్స్ కొనేవారు ఆహ్లాదకరమైన వాతావరణానికే మొగ్గుచూపుతుంటారు. ముఖ్యంగా చెరువులు, లేక్ వ్యూ పాయింట్స్ దగ్గర, కాంక్రిట్‌కు దూరంగా ఉండాలని వెతికి మరీ తీసుకుంటారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన హైడ్రా దెబ్బతో జనాల లెక్కలు మారిపోయాయి. 'లేక్ వ్యూ' అంటే చాలు అబ్బో మాకొద్దు బాబోయ్ అంటూ దండం పెట్టేస్తున్నారు. కొన్ని అపార్ట్స్ మెంట్స్ పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో కట్టిన అపార్ట్‌మెంట్స్ కావొచ్చనే భయంతో జనాలు కన్నెత్తి కూడా చూడట్లేదు. దీంతో అలర్ట్ అయిన బిల్డర్లు 'గార్డెన్ ఫేసింగ్ ఫ్లాట్' అనే ప్రచారం మొదలుపెట్టడం విశేషం.

**'లేక్ వ్యూ' గురించి అడుగుతున్న కొత్త కస్టమర్లు..** ఈ మేరకు హైడ్రా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని పూర్తిగా మార్చేసింది. ఇండ్లు కొనేవారికి చెరువుల ఫుల్‌ట్యాంక్ లెవల్, బఫర్ జోన్ల గురించి అవగాహన పెరిగింది. దీంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు తమ వ్యూహాలు పూర్తిగా మార్చేస్తున్నారు. లేక్ వ్యూ మాట ఎత్తడానికి భయపడుతున్నారు. హెచ్‌ఎండీఏ అనుమతులు, రెరా నిబంధనల గురించి అడిగిన వినియోగదారులు ఇప్పుడు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధి గురించే అడుగుతున్నట్లు బిల్డర్లు చెబుతున్నారు. దీంతో తక్కువ ధరలకు ఫ్లాట్లు అమ్మిన ఎవరూ రావట్లేదని, భారీగా నష్టపోతామంటూ వాపోతున్నారు. ఓ పెద్ద రియల్ ఎస్టేట్ సంస్థ ఐటీ కారిడార్‌లో 'లేక్ వ్యూ' పేరుతో భారీగా ప్రచారం చేసి రూ.500లకే చదరపు అడుగులు విక్రయించింది. దీంతో ఎగబడికొన్న జనాలు ఇప్పుడు వాటిని రద్దు చేసుకోవాలని చూస్తున్నారు. కొత్త కస్టమర్లు 'లేక్ వ్యూ' గురించి అడుగుతున్నారు. దీంతో ఆ సంస్థ 'గార్డెన్ ఫేస్'గా ప్రచారం మొదలుపెట్టింది. చెరువులకు దగ్గరగా ప్రాజెక్టులు చేపట్టిన చాలా రియల్ ఎస్టేట్ సంస్థలది అదే దారి. బిల్డర్లంతా ఫ్లాట్‌ను బుక్ చేసే టైమ్ లో కస్టమర్లముందు లేక్ వ్యూ మాట ఎత్తకూడదని నిబంధనలు పెట్టుకుంటున్నారు.

**ఆ భూములు కొన్న వారి గుండెల్లో గుబులు..** ఇదిలా ఉంటే చెరువు చుట్టు భూములు కొన్న వారి గుండెల్లో గుబులు రేగుతోంది. హైడ్రాతో డిమాండ్ పూర్తిగా పడిపోవడంతో లబోదిబోమంటున్నారు. అప్పట్లో కస్టమర్లు కొనడానికి వచ్చినా అనుకున్న ధర రాకపోవడంతో ఇవ్వలేదు. కానీ ఇప్పుడు కనీసం అటూ కన్నెత్తి కూడా చూడట్లేదని వాపోతున్నారు. ఇక దుర్గంచెరువు చుట్టుపక్కల నిర్మించాలనుకున్న ప్రాజెక్టులను పూర్తిగా రద్దు చేసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## ఏపీకి మరో ముప్పు..




బుడమేరు వరద బీభత్సం ఎలా ఉంటుందో ఇప్పుడు విజయవాడ ప్రజానీకానికి బాగా తెలిసివచ్చింది. ఒక్క వరద వేలాది కుటుంబాలను వీధిన పాడేసింది. ఒక్కసారి బుడమేరు కన్నెర్ర చేస్తే విజయవాడలో లక్షలాది మంది ప్రజలు వరద నీటిలో అన్నమో రామ చంద్రా అంటూ బతకాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడిప్పుడే బుడమేరు విజయవాడలో శాంతిస్తోంది. మరి ఈ బుడమేరు నీరంతా ఎక్కడ పోతోంది? ఈ వరద నీరంతా బుడమేరు డ్రైయిన్ ద్వారా కొల్లేరు సరస్సులోకి చేరుతోంది. అంటే ఇప్పుడు కొల్లేరుకు డేంజర్ బెల్స్ మొదలయ్యాయి. విజయవాడలో తీవ్ర విధ్వంసం తరువాత మెల్లగా కొల్లేరులో బుడమేరు నీరు వచ్చి చేరుతుండడంతో ఇప్పుడు ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు బిక్కు బిక్కుమంటూ కాలం గడపాల్సిన పరిస్థితి వచ్చింది. ఎప్పుడు కొల్లేరు పొంగి తమ ప్రాంతాలను ముంచేస్తుందో అని టెన్షన్ పడుతున్నారు. ఇప్పటికే మండవల్లి మండలంలో చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అక్కడి పెనుమాకలంక, ఇంగిలిపాకలంక, నందిగామలంక గ్రామాలకు వరదనీరు వచ్చి చేరుతోంది. అలాగే మణుగులూరు, కొవ్వాడలంక గ్రామాల్లోనూ నీరు చేరింది. అదేవిధంగా చినఎడ్లగాడి దగ్గర ఏలూరు-కైకలూరు ప్రధానరహదారిపై రెండడుగుల ఎత్తులో ప్రమాదకరంగా నీరు ప్రవహిస్తోంది. దీంతో కొల్లేరు విస్తరించి ఉన్న ఏలూరు జిల్లాలోని ఏలూరు, మండవల్లి, కైకలూరు మండలాల్లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.

**ఆక్రమణలు.. కొల్లేరును కకావికలం చేశాయి..**

కొల్లేరు సరస్సు ఆసియాలోనే ఆహ్లాదకరమైన అతి పెద్ద మంచినీటి సరస్సు. ఇది వేలాది కిలోమీటర్ల దూరం నుంచి వచ్చే వలస పక్షులకు ఆశ్రయం ఇస్తుంది.

2లో

# ఏపీకి మరో ముప్పు..

ఇక్కడ ప్రపంచ ప్రసిద్ధి చెందిన పక్షులు వలస వచ్చి గూడు కట్టుకుని కొంతకాలం తరువాత తిరిగి వెళ్లిపోతాయి. వృక్షజాలం, జంతుజాలంతో సమృద్ధిగా ఉన్న ఈ సరస్సు ఎప్పుడూ అక్టోబర్ మార్చి నెలల మధ్య ఉత్తర ఆసియా, తూర్పు ఐరోపా నుండి వలస పక్షులను ఆకర్షిస్తుంది. ఈ సీజన్‌లో, సరస్సును దాదాపు రెండు మిలియన్ల పక్షులు సందర్శిస్తాయని అంచనా.

కృష్ణా–గోదావరి డెల్టాల మధ్య ఇది వ్యాపించి ఉంది. ప్రస్తుతం ఈ సరస్సు కుచించుకుపోయింది. దీనికి కారణం ఆక్రమణలే. భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం 9 ఫిబ్రవరి 2001న తీసిన ఉపగ్రహ చిత్రాలు 245 కిమీ అంటే దాదాపు 42% ఆక్వా కల్చర్ ఆక్రమించిందని , వ్యవసాయంమరో 8.5% ఆక్రమించిందని తేల్చాయి. ఆక్వాకల్చర్ కింద ఉన్న ప్రాంతంలో సరస్సు లోపల 1,050 చేపల చెరువులు మరియు 38 ఎండిపోయిన చేపల చెరువులు ఉన్నాయి. ఇవి కలిసి 103 కిమీ విస్తీర్ణంలో ఉన్నాయి . ఆక్వాకల్చర్ మత్స్యకారులు చేపలను పక్షులు తినకుండా తుపాకీ కాల్పులు జరుపుతారు. వ్యవసాయ ఆక్రమణలు ఎక్కువగావరిపైర్లు. ఆశ్చర్యకరంగా, ఉపగ్రహ చిత్రంలో స్పష్టమైన నీరు ఇక్కడ కనపడలేదు. మిగిలిన సరస్సు నీటి మళ్లింపుతో తగ్గిపోతుంది లేదాఏనుగు గడ్డి, వాటర్ హైసింత్ వంటి కలుపు మొక్కలతో నిండి ఉంటుంది.

**ఉప్పుటేరును మాయం చేసేశారు..**

కొల్లేరులో అధికంగా వచ్చి చేరే నీరు ఉప్పుటేరు ద్వారా సముద్రంలో కలుస్తుంది. మొగల్తూరు మండలంలోని మూలపర్రు వద్ద సముద్రంలో ఉప్పుటేరు కలిసే వరకూ ఉన్న ప్రాంతం అంతా ప్రస్తుతం ఆక్రమణల్లో ఉంది. ఆక్వాసాగు కోసం దాదాపు 5 వేల ఎకరాలు ఆక్రమించేశారని తెలుస్తోంది. అంతేకాకుండా, చాలా చోట్ల ఉప్పుటేరు మీదనే ఇళ్ళు కూడా నిర్మించేశారు. ఈ ఉప్పుటేరు ద్వారా రోజుకు 15 వేళా క్యూసెక్కుల నీరు వరకూ సముద్రంలోకి వెళ్లే ఏర్పాటు స్వతహాగా ఉండేది. ఈ ఆక్రమణల కారణంగా అది దాదాపు 10వేల క్యూసెక్కులకు తగ్గిపోయింది. ఇక ఈ ఉప్పుటేరు నిర్వహణ పూర్తిగా పక్కన పెట్టేశారు. ఉప్పుటేరులో ఎప్పటికప్పుడు (కనీసం రెండేళ్లకోసారన్నా) పూడికలు తీయాల్సిన అవసరం ఉంటుంది. ఏళ్లకు ఏళ్ళుగా ఆ పని చేయడం మానేశారు. దాదాపుగా 12 ఏళ్ల క్రితం ఆ పని జరిగింది. ఆ తరువాత అక్కడక్కడా కొంత వరకూ నిర్వహణ చేశారు. కానీ, గత ఐదేళ్లుగా కనీసం ఆ మాత్రం కూడా నిర్వహణ చేయలేదు. కనీసం గుర్రపు డెక్క వంటి కాలువలను ఆక్రమించే మొక్కలను కూడా తొలగించలేదు.

**ఇప్పుడిదంతా ఎందుకంటే..**

బుడమేరుకు వరద వస్తే ఆ నీరంతా కొల్లేరులోకే వెళుతుంది. కొల్లేరు ఈ నీటితో నిండిపోతే ఎక్కువైన నీరు ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి వెళ్ళాలి. కానీ, ఇప్పుడు ఉప్పుటేరులో చాలా భాగం ఆక్రమణలో ఉంది. కొంత భాగం పూడికలు తీయకపోవడం, నిర్వహణ చేయకపోవడంతో పూడిపోయింది. ఇప్పుడు కనీసం 10 వేల క్యూసెక్కుల నీటిని కూడా ఉప్పుటేరు భరించే పరిస్థితి కనిపించడం లేదు. బుడమేరు వరద నీరు రోజుకు 30 వేల క్యూసెక్కుల వరకూ కిందికి వస్తోంది. అందులో కొంత అటూ ఇటూ పోయినా దాదాపు 20వేల క్యూసెక్కుల వరకూ కొల్లేరును చేరే అవకాశం ఉంది. మరోవైపు ఇప్పటికే కొల్లేరులో రోజుకు 10వేల క్యూసెక్కులు ఉండే నీరు 25వేల క్యూసెక్కులకు చేరింది. దీంతో ఇప్పుడు రోజుకొక మరొక 20వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరితే, కొల్లేరు పరిస్థితి ఎలా ఉంటుందనేది ఊహకందదు. పైగా ఇప్పుడు కొల్లేరు క్యాచ్ మెంట్ ఏరియాలో ఇంకా భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఆ నీరంతా కొల్లేరుపైనే భారం వేస్తుంది.

**ప్రమాదకరంగా పరిస్థితులు..**

ఈ లెక్కలన్నీ అంచనాగా వేసినవి. వీటిలో సగం లెక్కలు కరెక్ట్ అయినా.. కొల్లేరుకు ప్రమాదం పొంచి ఉన్నట్టే. అదే పూర్తిగా ఈ లెక్కలు నిజం అయితే.. పరిస్థితి ఎలా ఉంటుంది అనేది అంచనా వేయలేం. ఇప్పుడు చేయాల్సింది కొల్లేరు చుట్టుపక్కల ఉన్నవారిని జాగ్రత్తగా కాపాడుకోవడానికి ఏమి చేయాలో చూడటమే. అప్రమత్తంగా ప్రతి క్షణం ఉండాల్సిన పరిస్థితి ఉంది.

**ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి..**

ప్రభుత్వం కూడా ప్రజలను అప్రమత్తం చేస్తోంది. వర్షాలు ఇంకా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ నేపథ్యంలో ప్రజలంతా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే, ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులు చెబుతున్న సూచనలు పాటిస్తూ.. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలి వెళ్ళడానికి సిద్ధంగా ఉండాల్సి ఉంది.

# 8 గంటలు రిస్క్ తీసుకుని 82 మందిని కాపాడిన సబ్ కలెక్టర్!

**ఇది నా డ్యూటీ..**

ఈ సందర్భంగా తో మాట్లాడిన భవాని శంకరీ.. నూజివీడులో వరదలు రావడం ఇదే ఫస్ట్ టైమ్ అని చెప్పారు. టౌన్ లో ఉన్న రెండు పెద్ద చెరువులు నిండి ఇలా కట్ట తెగుతుందని ఎవరూ ఊహించలేదన్నారు. డ్యూటీ టైమ్ అయిపోయినప్పటికీ సాధ్యమైనంత వరకూ పని చేయాలని అనుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే రాత్రి చాలా సేపు అక్కడే ఉండి జాగ్రత్తలు తీసుకున్నట్లుతెలిపారు. ఇక ప్రశంసలపై స్పందిస్తూ.. 'ఇది నా డ్యూటీ. అందరినీ సేఫ్ చేయడం మా బాధ్యత. ఇది నాకు ఫస్ట్ ఉద్యోగం. వరదల అనుభవం ఇదే మొదటిసారి. ఇది భవిష్యత్తులోనే మరిన్ని జాగ్రత్తలు తీసుకునేందుకు ఉపయోగపడుతుంది. మరో వారంలో వర్షాలు పడే అవకాశం ఉంది. దానికోసం ఏర్పాట్లు చేసుకున్నాం' అని భవానీ శంకరీ తెలిపారు.

# వరద బాధితుల సహాయ చర్యలను సీఎంకు వివరించిన మంత్రి

**మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించిన మంత్రి సంధ్యారాణి**

బ్లీచింగ్ చల్లాలని, ఫాగింగ్ నిర్వహించాలని స్పష్టం చేసిన మంత్రి ఇప్పటికే ప్రతి వార్డు, సచివాలయాల వద్ద వైద్య నిర్వహణచేశామన్నారు .రేపటి నుంచి నిత్యావసరాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించిన మంత్రి సంధ్యారాణి

ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చం నాయుడు అధికారులు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జడ్పీలో కారుణ్య భర్తీలేవీ?

నల్లగొండ, సెప్టెంబరు 5: జిల్లా పరిషత్ పరిధిలో కారుణ్య నియామకాల పోస్టుల భర్తీలో జాప్యం జరుగుతోంది. స్థానిక సంస్థల ఉద్యోగులు ఎవరైనా మరణించినా, ఆరోగ్య కారణాల రీత్యా ఉద్యోగం చేయలేని పరిస్థితుల్లో వలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నా సదరు ఉద్యోగి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాల్సి ఉంటుంది. ఈ విధానం అనేక సంవత్సరాలుగా కొనసాగుతోంది. నల్లగొండ జిల్లా పరిషత్ పరిధిలో వివిధ సెక్షన్‌లలో 150పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆరేడు సంవత్సరాలుగా ఈ పోస్టులు భర్తీ కావడం లేదు. కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పంచాయతీరాజ్‌తో పాటు స్థానిక సంస్థల పరిధిలో ఎదైనా ప్రభుత్వ శాఖలో పనిచేస్తూ మరణించిన, వలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్న వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించడమే కారుణ్య నియామక లక్ష్యం. సదరు ఉద్యోగి మృతితో వారి కుటుంబాలు వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతుంతారు. జడ్పీ, మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు, ఇతర స్థానిక సంస్థల ఉద్యోగుల వారసులు కారుణ్య నియామకాల భర్తీ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగి సర్వీస్ కాలంలో మరణిస్తే ఆ వ్యక్తి కుటుంబంలో భార్య, భర్తకు, కుమారుడికి, కూతురికి లేదంటే కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు వారిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. వారి అర్హత ఆధారంగా మృతిచెందిన ఉద్యోగి తత్సమాన ర్యాంకు ప్రకారం అదేస్థాయిలో ఉద్యోగం లేదంటే తక్కువ స్థాయిలో ఉద్యోగం కల్పించాల్సి ఉంటుంది. ఇది ఉద్యోగుల హక్కుతో పాటు సర్వీస్ నిబంధనలో కూడా ఉంది.

**అటెండర్ పోస్టులే కారుణ్య నియామకాలకు ఆంటంకం**

కారుణ్య నియామకాల భర్తీ నల్లగొండ జిల్లా పరిషత్‌లో కొనసాగు తున్నప్పటికినీ అవి అంతంతా మాత్రమే ఉంటున్నాయి. దీని ప్రధాన కారణం అటెండర్ పోస్టులు మాత్రమే 150పోస్టులు ఉండటం తప్ప ఉన్నత పోస్టులు లేకుండా పోయాయి. అటెండర్ పోస్టుల పట్ల(ఆఫీస్ సబార్డినేట్) మృతిచెందిన కుటుంబ సభ్యుల పిల్లలు లేదంటే ఇతర పెద్దలు విముకత చూపిస్తూ ముందుకు రావడం లేదు. మండల పరిషత్, ఇతర స్థానిక సంస్థల్లో సబార్టినేట్ ఉద్యోగాలు తప్ప మిగతా ఉద్యోగాల్లో నియామక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టడం లేదు. గత ప్రభుత్వ హయాంలో నుంచి ఈ నియామకాలు అరకొరగా సాగుతు న్నాయి. ఈ ఉద్యోగాలకు సంబంధించి అంటెండర్ పోస్టు లోనే నియామక ప్రక్రియ చేపట్టడంతో డిగ్రీ, పీజీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్‌తో పాటు కాస్తా ఆర్థికంగా ఉన్న బా?ధిత కుటుంబాల పిల్లలు లేదంటే వారి కుటుంబ సభ్యు లు అంటెండర్ పోస్టులు కాకుండా జూనియర్ అసిస్టెంట్ పోస్టులను కోరుకోవడం మూలంగా జిల్లాలో నియామకాల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. టైపిస్టులు, రికార్డు అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు కోరుకుంటుండంతో కారుణ్య నియామకాల పోస్టులు భర్తీ కావడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయస్సును 58 ఏళ్ల నుంచి 61ఏళ్లకు పెంచడంతో గతంలో మాదిరిగా ఖాళీలు కూడా ఏర్పడటం లేదు. కారుణ్య నియామకాల్లో డిగ్రీ అర్హత ఉన్న వారికి జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, తెలుగు, ఇంగ్లీష్ హాయ్యర్ ఉత్తీర్ణత ఉన్నవారికి టైపిస్టు ఉద్యోగాలు, పదో తరగతి చదివిన వారికి ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం ఇస్తారు. జిల్లాలో కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారిలో అత్యధికంగా ఉన్నత విద్యను అభ్యసించిన వారు ఉండటం వారు కోరుకున్న విధంగా పోస్టులు లేకపోవడం సమస్యగా మారింది. కొంతమంది డిగ్రీ పూర్తి చేసే దశలో పిల్లలు సైతం తమకు అటెండర్ బదులు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ పోస్టు కావాలంటూ ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఆర్జీ పెట్టుకున్నారు.

**పైస్థాయి కేటగిరి ఖాళీలపై దృష్టి సారించని ప్రభుత్వం**

ప్రతి ప్రభుత్వ శాఖలోను అటెండర్ పోస్టులను మాత్రమే కారుణ్య నియామకాల కోసం ఖాళీలు చూపిస్తున్న ప్రభుత్వం సబార్డినేట్ పై స్థాయి ఖాళీలను మాత్రం ఖాళీలుగా చూపించకపోవడంతో జిల్లా పరిషత్ పరిధిలో పోస్టుల భర్తీకి తీవ్ర జాప్యం జరుగుతోంది. జిల్లా పరిషత్ అధి కారులు ఈ ఆరేడు సంవత్సరాలుగా కారుణ్య నియామకాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇస్తూ కౌన్సిలింగ్‌కు ఆహ్వానిస్తున్నా వచ్చిన బాధిత కుటుంబ వారసుడు తమకు జూనియర్ అసిస్టెంట్ పోస్టు క్యాడర్ కలిగిన ఉద్యోగం ఇస్తేనే జాయిన్ అవుతామంటున్నారు. ఉన్నత చదువులు చదివి అటెండర్




పోస్టులో జాయిన్ అయితే పదోన్నతి వచ్చే వరకు ఏళ్ల సమయం పడుతుందని, సగం సర్వీస్ పూర్తి అవుతుందన్నా ఆలోచనతోనే అటెండర్ పోస్టులో బాధ్యతలు తీసుకోవడానికి వారసులు వెనకంజ వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ కారుణ్య నియామకాల భర్తీ కోసం ఏ విధమైన ఆలోచన చేస్తుదనే దానిపై ఎదురు చూస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు ఇతర పై క్యాటగిరి పోస్టులను భర్తీ చేస్తారా లేదా అనేది చర్చ సాగుతోంది. జిల్లా పరిషత్‌లో 2018 సంవత్సరం నుంచి కారుణ్య నియా మకాలు పూర్తి స్థాయిలో జరగడం లేదు. జడ్పీ కార్యాల యంలో వివిధ హోదాలో పనిచేస్తూ చనిపోయిన ఉద్యోగుల పిల్లలు, అటు కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి ఓ వైపు కోరుతునే మరోవైపు అటెండర్ పోస్టులకు బదులుగా ఉన్నత పోస్టులను కోరుతుండడంతో పెండింగ్ పడుతోంది.

**కౌన్సిలింగ్‌కు పిలిచినా ముందుకు రావడం లేదు**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాల పోస్టుల భర్తీకి అనేక సార్లు నిర్ణయం తీసుకున్నాం. కౌన్సిలింగ్‌కు పిలిచిన కూడా ముందుకు రావడం లేదు. అటెండర్ పోస్టుల పట్ల వారు విముఖత చూపుతున్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన వారు అటెండర్ పోస్టులల్లో జాయిన్ కావడం లేదు. దీంతోనే చాలా కాలంగా కారుణ్య నియామకాలు పూర్తి స్థాయిలో చేపట్ట లేకపోయాం. చనిపోయిన వారి వారసులు ఖాళీగా ఉన్న పోస్టుల్లో జాయిన్ కావడానికి ముందుకు వస్తే నియామకాలను వెంటనే చేపడతాం.

# 39,481 కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్

మీకు పోలీస్ అవ్వాలని ఉందా..అయితే ఈ శుభవార్త మీకోసమే. భారీ సంఖ్యలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 39,481 పోస్టులు భర్తీ కానున్నాయి. అప్లై చేయడానికి వివరాలు కింద చదివేయండి.

గత ఏడాది 46, 617 కానిస్టేబుల్ ఖాళీల నియామక ప్రక్రియ పూర్తి చేసిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఈ ఏడాది మళ్ళీ భారీ సంఖ్యలో ఉద్యోగాలతో వచ్చేసింది. తాజాగా 39,481 కానిస్టేబుల్ నియమకాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో దీనికి సంబంధించి పరీక్షల జరగనున్నాయి. టెన్త్ పాసయిన వారు దీనికి అప్లై చేసుకోవచ్చును. సెప్టెంబర్ 5వ తేదీ నుంచి అక్టోబర్ 14వరకు ఆన్ లైన్ దరఖాస్తులను స్వీకరిస్తారు. నవంబర్ 5,6,7 తేదీల్లో ఎడిట్ ఆప్షన్ అవకాశం ఉంది.

సీఐఎస్ఎఫ్‌లో 7,145బీ సీఆర్‌పీఎఫ్‌లో 11,541బీ ఎస్ఎస్‌బీలో 819బీ ఐటీబీపీలో 3017బీ ఏఆర్‌లో 1248బీ ఎస్ఎస్ఎఫ్‌లో 35, ఎన్‌సీబీలో 22 చొప్పున ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారు. వీటికి రాత పరీక్షతో పాటూ ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, ఫజికల్ స్టాండర్డ్ టెస్ట్, వైద్య పరీక్షలు, ధ్రువ పత్రాల పరిశీలన, రిజర్వేషన్ అనుసరించి ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**జీతం..**

పే లెవెల్ -1 కింద ఎన్‌సీబీలో సిపాయి ఉద్యోగాలకు రూ. 18,000 నుంచి 56,900 చొప్పున ఇవ్వనుండగా.. ఇతర పోస్టులకు పే లెవెల్ -3 కింద రూ. 21,700 నుంచి రూ.69,100 వరకు జీతం ఉంటుంది.

అర్హతలు..

గుర్తింపు పొందిన బోర్డు లేదా యూనివర్శిటీ నంచి టెన్త్ లేదా మెట్రిక్యులేసన్ పాసై ఉండాలి. పురుషులు అయితే 170 సెం.మీ.ల ఎత్తు, మహిళలు అయితే 157 సెం.మీ.లకు ఎత్తు తగ్గకుండా ఉండాలి. అభ్యర్థులు 18నుంచి 23 ఏళ్ళ మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్ళు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్ళ సడలింపు ఉంది.

**పరీక్షా విధానం**

మొత్తం పరీక్ష 160 మార్కులకు ఉంటుంది. ప్రతీ ప్రశ్నకూ రెండు మార్కులు ఉంటాయి. జనరల్ ఇంటెలిజెన్స్, రీజనింగ్ జనరల్ నాలెడ్జ్, ఎలిమెంటరీ మాథ్స్, ఇంగ్లీష్ లేదా హిందీ ల నుంచి ప్రశ్నలుంటాయి. ఎగ్జామ్ వ్యవధి 60 నిమిషాలు. నెగటివ్ మార్కింగ్ ఉంటుంది.

దరఖాస్తు ఫీజు 100 రూ. మహిళలు, ఎస్సీ, ఎస్టీ , మాజీ సైనిక అభ్యర్థులు ఫీజు చెల్లించనక్కర్లేదు. చీరాల, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, విజయనగరం, విశాఖ, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ లలో పరీక్ష నిర్వహిస్తారు

# అన్నదాతలకు అండగా ఉంటాం

**గోనె సంచులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత**



గడివేముల, సెప్టెంబరు 5: తుఫాను వల్ల పంట నష్టపోయిన అన్నదాతలకు అండగా ఉంటామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆమె నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించిన రైతులకు ఎమ్మెల్యే గౌరు చరిత బిలకలగూడురు గ్రామంలో గోనె సంచులను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు నమోదు చేస్తున్నారన్నారు. వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తప్పనిసరిగా న్యాయం చేస్తుందని అన్నారు. విజయవాడలో వరద బాధితులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. అయితే వైసీపీ నాయకులు ఓర్వలేక నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బాధితులకు భరోసాగా ఉండక పోగా విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. వర్షం వల్ల దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేయిస్తామన్నారు. కూలిన మట్టిమిద్దెలకు పక్కా ఇళ్లు మంజూరు చేయిస్తామని అన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, మాజీ కో-ఆప్షన్‌మెంబర్ ఎస్‌ఏరఫిక్, సుదర్శన్‌రెడ్డి, పంట రామచంద్రారెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, తహసీల్దార్ విద్యా సాగర్, మండల వ్యవసాయాధికారి హేమసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.



# సాగర్ ప్రాజెక్టు నీటి మట్టం 587.70 అడుగులు





నాగార్జునసాగర్, సెప్టెంబరు 5: నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590అడుగులు(312.0450టీఎంసీలు) కాగా గురువారం సాయంత్రానికి 587.80 అడుగులుగా(305.9818టీఎంసీలుగా) ఉంది సాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి 96,399 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885అడుగులు(215.8070టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 884.80 అడుగులుగా (213.8878టీఎంసీలుగా) ఉంది. శ్రీశైలం ఒక క్రస్ట్ గేటును 10అడుగుల మేరకు ఎత్తి 27,937 క్యూసెక్కుల నీటిని, శ్రీశైలం కుడి గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 30,708 క్యూసెక్కుల నీటిని, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 37,116 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు మొత్తం 95,761 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా ప్రస్తుతం 587.80 అడుగులు (305.9818టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8529 క్యూసెక్కుల నీటిని, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,476 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, వరద కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 40,405 నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 95,761 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతుంది.

**నిలకడగా పులిచింతల వరద**

మేళ్లచెర్వు: పులిచింతలకు ఎగువ నుంచి స్వల్పంగా 57,428 క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. ఆదివారం సాయంత్రం 6,41,250 క్యూసెక్కులుగా నమోదైన వరద నీరు సోమవారం సాయంత్రానికి 5,48,050 క్యూసెక్కులుగా నమోదు కాగా మంగళవారం సాయంత్రానికి 4,07,855 క్యూసెక్కులుగా నమోదైంది. మంగళవారం రాత్రి 11 గంటలకు ఒక్కసారిగా లక్ష క్యూసెక్కులకు తగ్గిన వరద బుధవారం సాయంత్రానికి 20వేల క్యూసెక్కులుగా నమోదైంది. గురువారం 50వేల క్యూసెక్కులు నమోదు కాగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు. (45.77) టీఎంసీలు కాగా, 173.78అడుగులు. (43.88 టీఎంసీలుగా) నమోదు కాగా తెలంగాణ జల విద్యుత్ కేంద్రం నుంచి 16 వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ నాలుగు యూనిట్ల ద్వారా 104 మెగావాట్లను విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుండగా ప్రాజెక్టు మొత్తం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 57,482 క్యూసెక్కులుగా నమోదైంది.

**ఏడు గేట్ల ద్వారా మూసీ నీటి విడుదల**

కేతేపల్లి: నల్లగొండ, సూర్యాపేట జిల్లాల సరిహద్దుల్లో గల మూసీ ప్రాజెక్టుకు ఐదు రోజులుగా వరద కొనసాగుతోంది. హైదరాబాద్ నగరంతో పాటు ఎగువ ప్రాంతాల్లో రోజుల తరబడి విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ఆలేరు, బిక్కేరులతో పాటు చిన్నాచితక వాగులు, వంకలు పొంగి పొర్లుతుండడంతో వరద నీరు దిగువన గల మూసీ ప్రాజెక్టుకు చేరుతోంది. దీంతో మూసీ ప్రాజెక్టుకు వరద నీటిరాకడ భారీగానే ఉంటుంది. ఐదు రోజుల నుంచి ప్రాజెక్టుకు పెరిగిన వరద తాకిడి గురువారం సైతం కొనసాగింది. మంగళ, బుధవారాల్లో ప్రాజెక్టు ఏడు క్రస్టుగేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి ఎగువ నుంచి వస్తున్న వరదకు మించి దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు గురువారం రెండు గేట్లు తగ్గించి ఐదు గేట్లను ఎత్తి 12,111క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. మరోవైపు 641అడుగులకు పడిపోయిన ప్రాజెక్టు నీటిమట్టాన్ని గరిష్ట స్థాయికి చేర్చే చర్యలు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే ఇన్‌ఫ్లో 8,773క్యూసెక్కులుగా నమోదైంది. మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645అడుగులుకాగా గురువారం సాయంత్రానికి నీటిమట్టం 641.30అడుగులుగా నమోదైంది. రిజర్వాయర్ నీటినిల్వ సామర్థ్యం 4.46టీఎంసీలకుగాను ప్రస్తుతం 3.52టీఎంసీల నీరు ఉంది. ప్రాజెక్టు ఏడు గేట్లు ఎత్తి భారీగా నీటిని వదులుతున్నారు.

# డా.ఎన్టీఆర్ వైద్య సేవలపై ఫిర్యాదులు వస్తే చర్యలు

**10 కేసులకు రూ.1.54 లక్షలు జరిమాన డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ సమావేశంలో. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**

**కడప, సెప్టెంబర్ 05 :** ఎన్టీఆర్ వైద్య సేవల నెట్వర్క్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ఆరోగ్య సేవలు పొందిన వారి నుంచి ఫిర్యాదులు వస్తే ఆస్పత్రులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించి ఆసుపత్రులపై ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అందిన ఫిర్యాదులపై సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యం తో కలెక్టర్ విచారణ చేసి జరిమానాలు విధించారు.

కడపలో హెూలిస్టిక్, తిరుమల, సన్ రైజ్ ఆసుపత్రులు, ప్రొద్దుటూరులోని కేవీఆర్ ఆసుపత్రి, పులివెందులలోని శ్రీ రాజా రాఘవేంద్ర ఆసుపత్రి మొత్తం ఐదు నెట్వర్క్ ఆస్పత్రుల్లో 14 ఫిర్యాదులు వచ్చాయని ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ బాలాంజనేయులు కలెక్టర్ కు తెలిపారు. ఇందులో ఎక్కువ కేసులు లబ్ధిదారుడి నుంచి డబ్బులు తీసుకొని వైద్యం అందించారని ఫిర్యాదులు అందాయని ఆయన కలెక్టర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ. నిబంధనల మేరకు డా.ఎన్టీఆర్ వైద్య సేవలను పూర్తి ఉచితంగా, మెరుగైన ట్రీట్మెంట్ ను అందించాలి కానీ మీ పై అభియోగాలుఅందాయన్నారు. డబ్బులు ఎందుకు తీసుకోవాల్సి వచ్చింది. ఎందుకు రీఫండ్ చేయాల్సి వచ్చిందన్న అంశంపై సంబంధిత ఆసుపత్రుల యాజమాన్యాన్ని కలెక్టర్ ప్రశ్నించారు. ఆస్పత్రికి వచ్చేలోపలే ప్రాథమికంగా కొన్ని పరీక్షలు చేసుకొని కొంత మొత్తం ఖర్చుచేసి వస్తున్నారని, ఆ మొత్తాన్ని తిరిగిచెల్లించినప్పటికీ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా లబ్ధిదారులు ఫిర్యాదులు చేస్తున్నారని ఆస్పత్రుల ప్రతినిధులు కలెక్టర్ కు తెలిపారు దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఉచిత వైద్యం అందించాలని, ఎన్టీఆర్ వైద్య సేవల లబ్ధిదారులకు ఇబ్బంది కల్గించే ఏ చర్యలైనా తప్పుగానే పరిగణించడం జరుగుతుందన్నారు.



ఇరువైపులా వాదనలు విన్న తరువాత అయిదు ఆసుపత్రులకు సంబంధించి మొత్తం 14 కేసులలో 10 కేసులకు రూ. 1.54 లక్షలు పెనాల్టీ చెల్లించాలని కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన 4 కేసులకు సంబంధించి ఆసుపత్రుల వారి తరపున తగిన అధారాలు ఉన్నందున హెచ్చరించి కొట్టి వేశారు.

ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డిసిహెచ్ఎస్ డా.హిమదేవి, ఏడీ ఐ%డ%పీఆర్ వేణుగోపాల్ రెడ్డి, డీఎం రమేష్ బాబు, ఆసుపత్రుల యాజమాన్యాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నల్లమలలో కనువిందు చేస్తున్న జలపాతాలు



**జలపాతాలకు పర్యటకుల తాకిడి,**

**ఆత్మకూరు సెప్టెంబర్05,** ఇటీవల కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు అద్భుతంగా ప్రవహిస్తుండడంతో పాటు చెరువులు జలాశయాలు నిండుకుండలా మారాయి మరోవైపు నల్లమల్ల అడవుల్లో జలపాతాలు కనువిందు చేస్తూ పర్యటకులను ఆనందింప చేస్తున్నాయి, కొండలు గుట్టలు దాటుతూ అడవుల్లో అల రారుతున్న సుందర జలపాతాలు సందర్శకులును కలవిందు చేస్తూ ఆహార కరంగా మారాయి, ఎత్తైన కొండలు గుంటలపై నుండి కిందికి జల వారితో సందడి చేస్తున్నాడంతో పకృతిని ఆస్వాదించేందుకు సందర్శకుల తాకిడి పెరుగుతుంది, నంద్యాల జిల్లా ఆత్మకూరు నల్లమల అడవి డివిజన్ పరిధిలో కొత్తపల్లి మండలం శివపురం గ్రామం కొలనుభారతి క్షేత్రం సమీపం అడవి ప్రాంతంలో జలపాతం, ఆత్మకూరు మండలం ఇందిరేశ్వరం గ్రామం గుమితం జలపాతాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, జలపాతాలు సోగాయాలను పకృతిని ఆస్వాదించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు



వివిధ ప్రాంతాల నుంచి పర్యటకులు సందర్శిస్తున్నారు, ఇదిలా ఉంటే అడవి శాఖ అధికారులు జలపాతాలను సందర్శించేందుకు పర్యటకులకు ఆంక్షలు విధిస్తున్నారు,

# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి,



**ఆత్మకూరు సెప్టెంబర్05** వినాయక చవితి పర్వదినాన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలనిఆర్డిఓ దాసు, డిఎస్పి రామాంజి నాయక్,సిఐలు సురేష్ కుమార్ రెడ్డి,ఓబులేసు, తహసిల్దార్ రత్న రాధిక లు అన్నారు, గురువారం పట్టణంలోని ఎంఎం ఫంక్షన్ హాల్ నందు పీస్ కమిటీ సమావేశాన్ని ఎస్సై నారాయణరెడ్డి,ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి అంటేనే ప్రతి ఒక్కరిలో ప్రత్యేక భక్తితో పాటు ఉత్సాహంగా ఉంటుందని అన్నారు, గణనాథుడి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేసి అటహాసంగా నిమర్జనం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు, వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు కమిటీగా వచ్చి పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు, ఏలాంటి సంఘటనలు జరిగిన కమిటీ సభ్యులే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ప్రశాంతత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకుసహకరించాలన్నారు,వినాయకచవితిపురస్కరించుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అల్లర్లు సృష్టించి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు, సోదర, స్నేహ, భావంతో అన్ని కులాల వారు వినాయక చవితి వేడుకలకు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం సోదరులతో పాటు ఆయా కులాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు,

# పౌష్టికాహారంతో రక్తహీనత దూరం

**అంగన్వాడీ కార్యకర్త బద్రుణ్**



**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** చిన్నారులకు తల్లులకు గర్భిణీలకు పౌష్టికాహారంతోనే రక్తహీనత దూరమవుతుందని అంగన్వాడీ కార్యకర్త భద్రున్ అన్నారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని 11 ,12 అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఈసీసీఈ డే కార్యక్రమం చిన్నారులు బాలింతలు గర్భవతులతో కలిసి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంతో పాటు వ్యాయామం ద్వారా పిల్లలలో మానసిక ఉల్లాసం ఏ కాగ్రత పెరగటంతో పాటు రక్తహీనత తగ్గుతుందని అన్నారు. పౌష్టికాహారం పై తల్లులకు బాలింతలకు గర్భిణీలకు అవగాహన కల్పించారు. పిల్లలకు విద్యుత్ తో పాటు పోషణ ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమన్నారు. తల్లులకు ప్రీస్కూల్ పై అవగాహన కల్పించారు పిల్లల శారీరక మానసిక ఉద్వేగ భాషా సాంఘిక సృజనాత్మకత అభివృద్ధిలో స్కూల్లో విద్యలో పిల్లలు చురుకుదనం గా అంగన్వాడీ కేంద్రాల ద్వారానే ఉండగలుగుతారన్నారు. ప్రతి తల్లి మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో పంపించి ఆటపాటల ద్వారా పిల్లలకు చదువు అందేలాచూడాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలంలో ఫేక్ పోలీసు హల్ చల్

**నకిలీ ఆర్ఎస్ఐ అరెస్ట్**

**రిమాండ్ కు తరలింపు**



**ఆత్మకూరు సెప్టెంబర్05** శ్రీశైలం దేవస్థానంలో నకిలీ ఆర్ఎస్ఐగా చెప్పుకుంటూ వివిధదందాలకుపాల్పడుతున్న వరంగల్ చెందిన ప్రశాంత్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు శ్రీశైలం సీఐ ప్రసాదరావు తెలిపారు. సెప్టెంబర్ 1న ప్రశాంత్ అనే వ్యక్తి శ్రీశైల క్షేత్రంలో తాను ఆర్ఎస్ఐనని, తనకు ప్రోటోకాల్ దర్శనం, రూమ్ కావాలని అడిగినట్లు పేర్కొన్నారు. అతని ప్రవర్తనపై అనుమానం వచ్చి విచారిస్తే అసలవిషయంబయటపడిందని సీఐ తెలిపారు. నిందితుడిని రిమాండ్ తరలించామన్నారు.




# ఐదవ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు



**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని 5వ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త గుల్జార్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రీ స్కూల్ చిన్నారులకు తల్లులకు పౌష్టికాహార ప్రాధాన్యత గురించి వివరిం చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్య కర్త గుల్జార్ గర్భవతులకు బాలింతలకు చిన్న పిల్లలకు తల్లులకు పౌష్టికాహార సమతుల్యత ఎలా తీసుకోవడం తదితర అంశాలపై బాలిం తలకు తల్లులకు వివరించారు. దానివ లన ఆరోగ్య వంతమైన శిశువుకు జన్మనిచ్చిన వారమవుతామన్నారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని ప్రీస్కూల్ చిన్నారుల తల్లులకు మానసికంగా శారీరక సాంఘిక సృజనాత్మకత అలవాట్ల పెంపొందించడానికి దోహదపడతాయన్నారు . ప్రతి సంవత్సరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో మొత్తం పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించుకుంటామని ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఉండే పిల్లల గర్భిణీ స్త్రీలు బాలింతల ఆరోగ్య పెరుగుదల స్థాయి అంచనా వేయటానికి ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఎత్తు బరువులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సహాయ కార్యకర్త హాజరబి తదితరులు తల్లులు, చిన్నారులు బాలింతలు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించాలి.

**వెలుగోడు సెప్టెంబర్ 5 ప్రభ న్యూస్** విద్యార్థులకు ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని విశ్రాంత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. అదేవిధంగా విద్యార్థులు కూడా పోటీ తత్వంతో విద్యను అభ్యసించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. విద్య అన్ని రంగాల అభివృద్ధికి మూల కారణం అన్నారు. గురువారం నాడు స్థానిక జిల్లా పరిశ్రమలు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఇక్బాల్,లింగన్న, శంషుద్దీన్ లు పాల్గొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అతిథులను శాలువలు పూలమాల తో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు అందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిశంకర్,



రామకృష్ణ, నరసింహులు, మొయినుద్దీన్, మొహమ్మద్ ఫైజుల్ల, ఆచారి, మహమ్మద్ రఫీ, అహ్మద్ హుస్సేన్ ,తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉన్నారు.

# కె.వి యస్ ఆర్ విద్యాసంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి గురువారంమాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్న మని

శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ నియోజవర్గం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులు అమీర్ భాష పాల్గొన్నారు. ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల అర్పించి గురుదేవోభవ ఆచార్యదేవోభవ అంటూ విద్యార్థులు నినాదాలతో స్కూల్లోని ఉపాధ్యాయులు అందర్నీ విద్యార్థులే శాలువా పూలమాలతో సత్కరించి ఆశీస్సులు తీసుకొని గురు భక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. అమీర్ భాష మాట్లాడుతూ నేటి విద్యార్థులను ఉత్తమ విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ జాతికి అందిస్తూ జాతి రథసారతులు ఉపాధ్యాయులు కు వందనం అభివందనం ఉపాధ్యాయ దినోత్సవం శు భాకాంక్షలు సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కీలకమైనది అటువంటి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి ఉపాధ్యాయుల నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటూ ఉపాధ్యాయులను గౌరవించుకుంటూ గురుపూజోత్సవం జరుపుకుంటున్న సందర్భం ఇది డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడుగా మేధావిగా తత్వవేత్తగా దౌత్య వేత్తగా ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా చేసిన సేవలు చిరస్మయం వారి జీవితం ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఆదర్శం మార్గదర్శకం విద్యార్థులను సంస్కారవంతులుగా దేశభక్తులుగా దేశాభివృద్ధి రథసారథులుగా చేసే ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్య అన్నిరంగాల అభివృద్ధికి మూలం ..హెచ్ఎం అతావుల్లా.

**వెలుగోడు సెప్టెంబర్ ఐదు ప్రభ న్యూస్** ప్రపంచంలోని అన్ని రంగాల అభివృద్ధికి విద్యనే మూలమని తెరిస ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెడ్మాస్టర్ అతావుల్లా భాషా పేర్కొన్నారు. గురువారం నాడు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు. సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికి అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ దేశంలో అయితే విద్య అభివృద్ధి చెందుతుందో ఆ దేశం అంతే స్పీడుగా అభివృద్ధి చెందుతుంద న్నారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎల్ కే ఆర్ గ్లోబల్ ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం.



**నంద్యాల,5-9-2024, (రిపబ్లిక్ న్యూస్)** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎల్ కే ఆర్ గ్లోబల్ పాఠశాల లో ఎంతో ఘనంగా గురువారం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కళ్యాణ్ కుమార్ ఈ పర్వదినాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి యొక్క విశిష్టత, విద్యార్థులను గొప్ప విద్యావంతులుగా, నాయకులుగా, శాస్త్రవేత్తలుగా తయారు చేయగల గొప్పతనం ఒక్క ఉపాధ్యాయులకు మాత్రమే సాధ్యమవుతుందని తెలియజేశారు. అలాగే ప్రిన్సిపల్ కోటి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఒక మంచి భవిష్యత్తును ఇవ్వాలన్నా, ఒక సమాజాన్ని నిర్మించాలన్నా ఉపాధ్యాయులకే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు



అందరూ తమ ఆటపాటలతో ఎంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రోత్సాహక పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నిర్మలాదేవి, ఏవో రమణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శం

ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం విశ్వ నగర్ నందలి ప్రగతి విద్యా మందిర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల శ్యామ్ విద్యా మందిర్ హెడ్మాస్టర్ కోదండరామిరెడ్డి, కరస్పాండెంట్ జనార్ధన్ రెడ్డి లను



ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులనే విద్యార్థులు ఆదర్శంగా భావించి వారి అడుగుజాడల్లో నడుస్తారు మంచి గురువులు విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన వ్యక్తిత్వంతో తీర్చిదిద్దుతారన్నారు దీనివలన విలువలు కలిగిన సమాజం ప్రతి ఒక్కరికి సంతోషాన్నిస్తుందన్నారు. ప్రతి గురువు ఆదర్శంగా భావించే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో ప్రతి టీచర్ తమ విద్యాబోధనను అత్యుత్తమంగా బోధించినప్పుడు ప్రతి విద్యార్థి భవిష్యత్తు బంగారు బాట అవుతుందని కొనియాడారు

## ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శం

ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం విశ్వ నగర్ నందలి ప్రగతి విద్యా మందిర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల శ్యామ్ విద్యా మందిర్ హెడ్మాస్టర్ కోదండరామిరెడ్డి, కరస్పాండెంట్ జనార్ధన్ రెడ్డి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులనే విద్యార్థులు ఆదర్శంగా భావించి వారి అడుగుజాడల్లో నడుస్తారు మంచి గురువులు విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన వ్యక్తిత్వంతో తీర్చిదిద్దుతారన్నారు దీనివలన విలువలు కలిగిన సమాజం ప్రతి ఒక్కరికి సంతోషాన్నిస్తుందన్నారు. ప్రతి గురువు ఆదర్శంగా భావించే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో ప్రతి టీచర్ తమ విద్యాబోధనను అత్యుత్తమంగా బోధించినప్పుడు ప్రతి విద్యార్థి భవిష్యత్తు బంగారు బాట అవుతుందని కొనియాడారు



# గురువులను మించిన శిష్యులు కావాలి

- ప్రతి విజయం వెనక గురువు తప్పనిసరిగా ఉండాల్సిందే
- చరవాణిలో వినడం కంటే పేపర్ పుస్తకాలలో చదవడమే జ్ఞానం
- బీసీ రాజారెడ్డికి ఘన స్వాగతం పలికిన ఉపాధ్యాయులు విద్యార్థులు
- కర్నూల్ ఉమ్మడి జిల్లాల టెలికాం మాజీ అడ్వైజర్ మెంబర్, పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లె సెప్టెంబర్ 5 (రిపబ్లిక్ న్యూస్):** గురువులను మించిన శిష్యులు గా తయారు కావాలని విద్య, వైద్య, రాజకీయ, న్యాయవాద వృత్తులలో ప్రావీణ్యత సాధించాలని కర్నూల్ ఉమ్మడి జిల్లాల టెలికాం మాజీ అడ్వైజర్ మెంబర్, పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి విద్యార్థినీలను కోరారు. గురువారం నాడు బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల (బాలికల) నందు ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూల్ ఉమ్మడి జిల్లాల టెలికాం మాజీ అడ్వైజర్ మెంబర్, పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. బీసీ రాజారెడ్డికి విద్యార్థినీలు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలుకారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి బీసీ రాజారెడ్డి నివాళులర్పించారు.బీసీ కుటుంబం పాఠశాలల అభివృద్ధి కోసం చేసిన కృషిని ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి పి స్వరూప గుర్తు చేశారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని, బీసీ రాజారెడ్డి చెప్పారు. మాజీ భారతదేశ రాష్ట్రపతిగా సేవలందించినటువంటి అబ్దుల్ కలాం లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పుస్తకాలు పేపర్లు చదవాలని విద్యార్థులను కోరారు. పాఠశాలలోని మౌలిక వసతులు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేస్తామని రాజారెడ్డి చెప్పారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి పెంచాలని బిసి రాజారెడ్డి ఆకాంక్షించారు. విద్యతోపాటు లోకాన్ని చదవాలని ధైర్యంగా ఉండాలని ముఖ్యంగా ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీసీ రాజారెడ్డి కోరారు. బనగానపల్లె నియోజకవర్గం లోని ఐదు మండలాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకొన్న బడ్డ ఉపాధ్యాయులకు బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేసి ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. బీసీ కుటుంబానికి ఉపాధ్యాయులు అంటే అపారమైన ప్రేమ గౌరవం ఉండడంతోనే ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులను సన్మానించి ప్రోత్సహించాలన్న సంకల్పంతో బీసీ రాజారెడ్డి హాజరై ఉపాధ్యాయులతో విద్యార్థులతో కొంత సమయం గడపడం జరిగింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తిలో నుండి అంచలంచలుగా ఎదిగి భారతదేశ రాష్ట్రపతిగా సేవలందించడం జరిగిందని బిసి రాజారెడ్డి గుర్తు చేశారు, ఈ మేరకు అప్పటి కేంద్ర ప్రభుత్వం రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. ప్రతి విజయం వెనక గురువు ఉంటారని గురువులను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆయన చెప్పారు.

**-ఫలాలను అందించే మహా వృక్షం బీసీ కుటుంబం-టంగుటూరి శీనయ్య:-**

ప్రజలకు అవసరమైన మేరకు తమ వంతుగా సహకారం అందించే కుటుంబం బీసీ కుటుంబమని... బీసీ రాజారెడ్డి చెట్లు ఫలాలను ఏ విధంగా అందిస్తాయో అదేవిధంగా ప్రజలకు మంచి చేసేందుకు పరితపించే నాయకుడు రాజారెడ్డి అని టంగుటూరి శీనయ్య కొనియాడారు. బీసీ రాజారెడ్డి సూచనల మేరకు బాలికల ఉన్నత పాఠశాలలో వసుధ ఫౌండేషన్ ద్వారా నోటు పుస్తకాలను తదితర సామాగ్రిని గత కొన్ని సంవత్సరాలు అందించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ఎంతో సానుభూతిగా ఎంతో గౌరవంతో బీసీ కుటుంబం ఉంటుందని శీనయ్య చెప్పారు. నిత్యం పట్టణ ప్రజల కోసం పరితపించే నాయకుడు బిసి రాజారెడ్డి అని రాజారెడ్డి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్రాంత ఎంఈఓ ఐవి పక్కిరెడ్డి మాట్లాడుతూ బాలికల పాఠశాలతో తనకు ఎంతో అనుబంధం ఉందని ఆనాటి సేవా కార్యక్రమాలలో అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ రాష్ట్రపతిగా సేవలందించడం చాలా సంతోషకరమైన విషయమని వారి సేవలను గుర్తించి అప్పటి కేంద్ర ప్రభుత్వం రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించాలని ఎందుకు బిసి కుటుంబం గుర్తుపెట్టుకొని ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించదగ్గ విషయమని టీచర్ నాగరాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ రెడ్డి, ఉపాధ్యాయులు మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, గౌరీ, వరలక్ష్మి, శ్రీదేవి, సుబ్బలక్ష్మమ్మ, షేక్ నాథ్ బేగం, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పందులు విషయంలో రెండు వర్గాల ఘర్షణ

**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 5, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణం బైటిపేటకు చెందిన రవి, సుంకన్నల మధ్య పందులు తమదంటే తమదని ఇరు వర్గాలు గురువారం సాయంత్రం ఘర్షణ పడ్డారు. గత రెండు రోజుల నుంచి ఇరువర్గాలు ఘర్షణ పడుతుండటంతో ఒకటో పట్టణ పోలీసులు రెండు వర్గాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.

## గాలి జనార్ధన్ రెడ్డికి ఏపీ ప్రభుత్వం షాక్



**అమరావతి:** ఏపీ సరిహద్దులో గాలి జనార్ధనరెడ్డి కంపెనీకి మైనింగ్ అనుమతి ఇవ్వడానికి తమకు అభ్యంతరం లేదంటూ జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని సమీక్షించాలనుకుంటున్నామని నేడు (మంగళవారం) సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం తెలిపింది. అమికస్ క్యూరీ నివేదికను కూడా అధ్యయనం చేసి మరో అఫిడవిట్ దాఖలు చేస్తామని పేర్కొంది. ఈ అభ్యర్థనపై తదుపరి విచారణను కోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

ఓబుళాపురం మైనింగ్ వ్యవహారంపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ తవ్వకాల్లో రాష్ట్ర సరిహద్దులు చెరిగిపోవడంతో గతంలో చేపట్టిన తవ్వకాలను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దులు గుర్తిస్తూ 2018లో సర్వే ఆఫ్ ఇండియా నివేదికలు సమర్పించింది. సర్వే ఆఫ్ ఇండియా దాఖలు చేసిన నివేదికపై అధ్యయనానికి నియమించిన అమికస్ క్యూరీ మరో నివేదికను సమర్పించింది. అయితే అమికస్ క్యూరీ నివేదికపై అధ్యయనం చేయాల్సి ఉందని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్దార్థ లూత్రా న్యాయస్థానికి తెలిపారు.

తమకు కూడా కొంత సమయం కావాలని కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోరారు. ఇక 2009 నుంచి తమకు కేటాయించిన ప్రాంతంలో మైనింగ్ జరపడం లేదని, సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటున్నట్లు గాలి జనార్ధన్ రెడ్డి మైనింగ్ కంపెనీల తరపు న్యాయవాదులు చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా నివేదికకు అనుగుణంగా గాలి జనార్ధనరెడ్డి కంపెనీకి మైనింగ్‌కి ఇవ్వడానికి తమకు అభ్యంతరం లేదని గతంలో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిందని మైనింగ్ కంపెనీల

న్యాయవాదులు తెలిపారు. అందరి వాదనలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం కేసు విచారణ నాలుగు వారాల పాటు జస్టిస్ హృషీకేశ్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి నేతృత్వంలోని ధర్మాసనం వాయిదా వేసింది. అమికస్ క్యూరీ నివేదికపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ధర్మాసనం ఆదేశించింది

# జీవితంలో వచ్చే ప్రతి చీకటిలో వెలుగు చూపేది గురువు



**పాములపాడు , సెప్టెంబర్ 05 ,**

నంద్యాల జిల్లా పాములపాడు మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ చైర్మన్ కాంచానం వేణు గోపాల్ , వైస్ చైర్మన్ ఝాన్సీ రాణి ,కో ఆప్షన్ సభ్యులు జాల రామ్మోహన్ యాదవ్ , కమిటీ సభ్యులు బాలక్రిష్ణ, లక్ష్మినారాయణ లతో పాటు ఆత్మకూరు స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీ అప్పాజీ పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవం సదర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ను ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.

ఆదర్శ పాఠశాల చైర్మన్ కాంచానం వేణు గోపాల్ :

ఉపాధ్యాయ దినోత్సవం అనేది ప్రపంచవ్యాప్త విద్యావేత్తల సహకారాన్ని గౌరవించడం ప్రశంసించడం కోసం అంకితం చేయబడిన ఒక ప్రత్యేక సందర్భం అని వివిధ దేశాలలో తేదీలలో జరుపుకుంటారు, ఈ రోజు జ్ఞానాన్ని అందించడం, విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడం విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్రను పోషించడం అని ఆదర్శ పాఠశాల చైర్మన్ కాంచానం వేణు గోపాల్ అన్నారు. అలాగే దేశాల్లో, విద్యారంగంలో ప్రముఖ వ్యక్తి పుట్టినరోజున ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పాటిస్తారు. భారతదేశంలో, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 న జరుపుకుంటారు.

భవిష్యత్ తరాలను పోషించడంలో, మార్గనిర్దేశం చేయడంలో సాధికారత కల్పించడంలో అధ్యాపకులు లేదా ఉపాధ్యాయులు పోషించే కీలక పాత్రను ఈ రోజు గుర్తుచేస్తుంది. అధ్యాపకులను గౌరవించడం సమాజ సాధికారత విద్యను అందించడంలో వారి కృషిని గుర్తించడం కోసం, భారతదేశంలో, ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఏటా సెప్టెంబర్ 5న జరుపుకుంటారు. 2024లో, ఇది గురువారం నాడు సెప్టెంబర్ 5 న జరుపుకుంటారనీ అన్నారు. అదనంగా ఈ తేదీ సెప్టెంబరు 5, 1888న జన్మించిన భారతదేశానికి రెండవ రాష్ట్రపతి మరియు ప్రఖ్యాత పండితుడు మరియు తత్వవేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్జన్మదినాన్ని కూడా సూచిస్తుంది . డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

1962లో ఆయన 77వ జన్మదినోత్సవం సందర్భంగా మొదటి ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. డాక్టర్ రాధాకృష్ణన్ తన పుట్టినరోజును జరుపుకునేందుకు విద్యార్థులు అతనిని సంప్రదించినప్పుడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకునే సంప్రదాయం. వ్యక్తిగత వేడుకలకు బదులు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులను సన్మానించడానికి ఈ రోజును కేటాయించాలని ఆయన ప్రతిపాదించారు. ఈ ఆలోచన స్వీకరించబడింది, ఇది భారతదేశంలో సెప్టెంబరు 5న ఉపాధ్యాయుల దినోత్సవంగా స్థాపించడానికి దారితీసింది. డాక్టర్ రాధాకృష్ణన్ విద్య యొక్క పరివర్తన శక్తి మరియు వ్యక్తులు దేశం యొక్క భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు పోషించే కీలక పాత్రను విశ్వసించారనీ అని అన్నారు.



ఉపాధ్యాయుల దినోత్సవం తమ విద్యార్థుల జీవితాలను మాత్రమే కాకుండా సమాజ భవిష్యత్తును రూపొందించడంలో అధ్యాపకులు పోషించే కీలక పాత్రను గుర్తు చేస్తుంది. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల అంకితభావం కృషికి కృతజ్ఞతలు తెలియజేయడానికి, జ్ఞానం విలువలను అందించడంలో వారి ప్రభావం గుర్తించడానికి ఇది ఈ రోజు ఉపాధ్యాయులలో వారి ప్రభావం మరియు విద్యకు అందించిన సహకారం గురించి ప్రతిబింబించేలా ప్రోత్సహిస్తుంది, ఈ రోజు వివిధ వేడుకలు అధ్యాపకులను గౌరవించడం అభినందించడానికి రూపొందించబడిన కార్యక్రమం గుర్తించబడుతుంది. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కాంచానం వేణు గోపాల్ , వైస్ చైర్మన్ ఝాన్సీ రాణి , కో ఆప్షన్ సభ్యులు జాల రామ్మోహన్ యాదవ్ , కమిటీ సభ్యులు బాలక్రిష్ణ , లక్ష్మినారాయణ , ఆత్మకూరు స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీ అప్పాజీ , ఉపాధ్యాయులు గుడి లాంటి బడిలో దేవుడు లాంటి గురువుల గొప్పతనం విద్యార్థులకు అద్భుతంగా వివరించడం జరిగింది.

## ఆళ్లగడ్డలోఘనంగాఉపాధ్యాయదినోత్సవం.,సమాజాన్నిశాసించేసత్తాగలఉపాధ్యాయుడిదే

### ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ

**ఆళ్లగడ్డ** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని టీఎస్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో ఎద్దుల పాపమ్మ స్కూల్ యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమం లోఎమ్మెల్యే భూమా అఖిలప్రియముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరికీ సన్మానించారుఅనంతరం స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఘనంగా సన్మానించారు ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు స్కూలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉపాధ్యాయ గురువుల దినోత్సవానికి ఇక్కడికి రావడం నాకు చాలా సంతోషంగా ఉందని గురువులు లేనిదే మనం లేమని ,తల్లి తండ్రి గురువు దైవం అంటారు కానీ నాకు నా



చిన్నప్పుడు గురువులే తల్లిదండ్రులయ్యారన్నారు. నా చిన్న వయసు నుండి కూడా నేను హాస్టల్లోనే ఉంటూ తల్లిదండ్రులకు దూరంగా ఉండి చదివాను కనుక నాకు వారి విలువ తెలుసునని ఆమె పేర్కొన్నారు.

విద్యార్థులు అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని భూమా అఖిలప్రియ కోరారు. కేవలం నేను ఆళ్లగడ్డ ఎమ్మెల్యేనే కాదు



ఒక అక్కగా ఒకచెల్లిగాఅందరికీఅందుబాటులోఉంటాను స్కూలుకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటేవెంటనేనాదృష్టికితీసుకొనిరావాలనిఖచ్చితంగాతగినచర్య లుతీసుకొని ఉన్నతాధి

కారులతోమాట్లాడిమీ సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు.

## వరద ప్రభావం బాధాకరం

విజయవాడ పరిధిలో వరధ ప్రభావంతో తీరని నష్టం వాటిల్లిందని ఇది బాధాకరమని మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పురపాలక కార్యాలయ పరిధిలోని అధికారులు, సిబ్బంది కమిషనర్ ఆధ్వర్యంలో సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పారిశుధ్య కార్మికుల సహకారంతో విజయవాడలోని మైత్రీనగర్ 5వ వార్డులో చెత్తను తొలగించడం, మురుగు నిల్వలను తరలించ డం వంటివి నిర్వహించారు.

**వరద ప్రభావం బాధాకరం**

**సహాయక చర్యల్లో పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి**

**మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి**

విజయవాడ పరిధిలో వరధ ప్రభావంతో తీరని నష్టం వాటిల్లిందని ఇది బాధాకరమని మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పురపాలక కార్యాలయ పరిధిలోని అధికారులు, సిబ్బంది కమిషనర్ ఆధ్వర్యంలో సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పారిశుధ్య కార్మికుల సహకారంతో విజయవాడలోని మైత్రీనగర్ 5వ వార్డులో చెత్తను తొలగించడం, మురుగు నిల్వలను తరలించ డం వంటివి నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకొచ్చి సహాయక కార్యక్రమాలను నిర్వహించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఆయనవెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు, హెల్త్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

**చీరాల పారిశుధ్య కార్మికుల సేవలు**

వరద ముంపు ప్రాంతాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనుల్లో చీరాల మునిసిపల్ పారిశు ధ్య కార్మికులు గురువారం పాల్గొన్నారు. కమిషనర్ చక్రవర్తి అక్కడ పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. పరిస్థితి చక్కబడే వరకు అక్కడే ఉంటారని తెలిపారు.



## విద్యా వ్యవస్థలో చాలా మార్పులు.. మంత్రి కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు

**నల్గొండ** : ఉపాధ్యాయులు పట్టుదలతో పని చేస్తే సమాజానికి ఆణిముత్యం లాంటి పౌరులను తయారు చేయొచ్చని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (%ఖశీఎ్‌అతీవఎఎ ఎవఅఎ్‌ =వఎఎ%) తెలిపారు. నల్గొండలో గురు పూజోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు విజయేంద్ర ప్రసాద్, కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం మందుల సామెల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయులు దేవుళ్లుగా మారాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన తనతో సహా ఎంతోమంది ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. ఇటీవల ప్రభుత్వ విద్యా వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయని వివరించారు.

కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల కంటే ఉపాధ్యాయులే ఎక్కువ అని.. ఇలాంటి పరిస్థితులు మారాలని అన్నారు.



రానున్న పదో తరగతి పరీక్షల్లో నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అతిథులు**

**కర్నూలు(న్యూసిటీ), సెప్టెంబరు 5:** నగరంలోని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా లోక్ అదాలత్ న్యాయాధికారి లీలా వెంకటశేషాద్రి అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో పాతబస్తీ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి మోహమూద్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆటో డ్రైవర్లకు తప్పకుండ లైసెన్సు ఉండాలని, లేకపోతే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. కంటి చూపు సరిగ్గా లేని డ్రైవర్లకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని కంటి వైద్యనిపుణుడు డా.పి. సుధాకర్ అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించాలని సీఐ మనసురుద్దీన్ తెలిపారు.

ముఖ్య అతిథులుగా లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది మనోహర్, గుండె వైద్య నిపుణురాలు కే. అరుణ పాల్గొన్నారు.




## సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ టిడిపి కేంద్ర కార్యాలయం ఉత్తరం జారీ



తెలుగుదేశం
పార్టీ జాతీయ కార్యాలయం

యన్.టి.ఆర్. భవన్,
ఆత్మకూరు గ్రామం,
మంగళగిరి మండలం,
గుంటూరు - 522 503.
ఆంధ్రప్రదేశ్.

తేదీ: 05-09-2024

విషయం : మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు పార్టీ నుంచి సస్పెన్షన్

****

ఈ రోజు వివిధ మాధ్యమాలలో కోనేటి ఆదిమూలం (సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే) ఒక మహిళను లైంగికంగా వేధించారని వస్తున్న ఆరోపణలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తూ పార్టీ నుంచి సస్పెండ్ చేయడమైనది.

( పల్లా శ్రీనివాసరావు )
రాష్ట్ర అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ



తెలుగుదేశం
పార్టీ జాతీయ కార్యాలయం

యన్.టి.ఆర్. భవన్,
ఆత్మకూరు గ్రామం,
మంగళగిరి మండలం,
గుంటూరు - 522 503.
ఆంధ్రప్రదేశ్.

తేదీ: 05-09-2024

విషయం : మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు పార్టీ నుంచి సస్పెన్షన్

****

ఈ రోజు వివిధ మాధ్యమాలలో కోనేటి ఆదిమూలం (సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే) ఒక మహిళను లైంగికంగా వేధించారని వస్తున్న ఆరోపణలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తూ పార్టీ నుంచి సస్పెండ్ చేయడమైనది.

( పల్లా శ్రీనివాసరావు )
రాష్ట్ర అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ









# విద్యార్థులకు ఉత్తమ విద్యను బోధించి భావితరానికి బాటలు వేయండి

**-సేవా దృక్పథంతో వరద బాధితులను ఆదుకోండి**

**-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యతను వెలికి తీయండి**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్) :పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉత్తమ విద్యనందిస్తూ వారి భావితరానికి బాటలు వేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఉపాధ్యాయులను సూచించారు. గురువారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ముఖ్య అతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నారని.... పిల్లలకు ఉత్తమ విద్యనందిస్తూ వారి భావితరానికి బాటలు వేయాలని టీచర్లకు దిశా నిర్దేశం చేశారు. తాను రాజకీయాల్లో ప్రవేశించడానికి ప్రధాన కారణం గురువులేనని.... వారికి పాదాభివందన కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా దేశానికి ఎన్నో సేవలందించారన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని మంత్రి తెలిపారు. జిల్లా ప్రజలందరి ఆశీస్సులతో తాను మంత్రిగా, స్పీకర్ గా అనేక పదవులు అలంకరించి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాజకీయాలు మార్చాలన్న ఉపాధ్యాయ చేతుల్లోనే ఉందని మంత్రి సూచించారు. ప్రస్తుతం రాష్ట్రం భారీ వర్షాలు, వరదల వల్ల క్లిష్ట పరిస్థితుల్లో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గం రాత్రింబవళ్లు శ్రమిస్తూ వరద బాధితులను ఆదుకుంటున్నారన్నారు. సేవా దృక్పథంతో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి విరాళాలు ప్రకటిస్తున్నారని మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయ సంఘాలు అందరూ కూడా ఒకరోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించినందుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ప్రముఖులు, దాతలు ముందుకొచ్చి వరద బాధితులను ఆదుకోవాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పిల్లలకు మంచి విద్యతోపాటు పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యతను వెలికితీస్తూ నచ్చిన రంగంలో స్థిరపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సమాజ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉందని చదువుతోపాటు వినయం, విధేయత, సంస్కారం తదితర సుగుణాల మానవతా విలువలు కూడా నేర్పించాలన్నారు. ఎంపిక చేసిన వారే ఉత్తమ ఉపాధ్యాయులు కాదని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయులేనని ఆమె అభివర్ణిస్తూ వున్న చిన్నపాటి తేడాను సరి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 85% ఉందని తెలిపారని.... ఈ ఏడాది ఖచ్చితంగా శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న పిల్లలను గుర్తించి ఇప్పటినుండే చక్కటి విద్యనందించి ఉత్తీర్ణత వంద ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. పిల్లలకు నేర్పే ప్రతి విషయం గురువులు, తల్లిదండ్రుల నుండి నేర్చుకుంటారని భగవద్గీత శ్లోకం ద్వారా స్పష్టంగా వివరిస్తూ... ఆకాశాన్ని హద్దుగా చేసుకొని ఏమేర అవకాశం ఉందో ఆ మేర విద్యనభ్యసించేందుకు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇంటర్, డిగ్రీ తర్వాత చాలామంది పిల్లలు చదువు ముగించి సెల్ ఫోన్ కు బానిస కాకుండా ఏదో ఒక రంగంలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నిరుద్యోగం, బాల్యవివాహాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వీటిని నియంత్రించేందుకు తల్లిదండ్రులు, యువతలో మార్పులు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తోందని ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తీర్ణత శాతాన్ని, విద్యార్థుల్లో నైతిక విలువలను పెంచాలన్నారు. తాను కూడా జిల్లా పరిషత్, రెసిడెన్షియల్, ఏపీఆర్జేసీ స్కూళ్లలో చదివే కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం గల ఉపాధ్యాయులున్నారని... విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఉపాధ్యాయుడు తనదైన శైలిలో పిల్లలకు ఉత్తమ బోధన అందించి పిల్లల్లో వన్నె తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు.శాంతిరాం విద్యాసంస్థల డైరెక్టర్ శివరాం, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, డివిఈఓ సునీత, డీఈవో సుధాకర్ రెడ్డి తదితరులు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అభినందనలు తెలుపుతూ ఉత్తమ బోధనపై సూచనలిచ్చారు. అనంతరం గుర్తించి ఎంపిక చేసిన 59 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి, జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జిల్లాలోని ఉపవిద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్యవేడు ఎమ్మెల్యేకి షాక్

తిరుపతి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలాన్ని టీడీపీ నుంచీ సస్పెండ్ చేయాలని చంద్రబాబు ఆదేశించారు. దీంతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు పార్టీ నుంచీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనను ఆదిమూలం లైంగికంగా వేధించారంటూ ఓ తెలుగు మహిళ నాయకురాలు చేసిన ఆరోపణలను, పార్టీకి ఇచ్చిన ఫిర్యాదును అధినేత సీరియస్‌గా తీసుకున్నారు. అందులో నిజానిజాలు, ఆరోపణల వెనుక ఇతర కోణాలు వంటివి ఏవైనా వుంటాయా అన్న విషయం కూడా అధినేత పరిగణనలోకి తీసుకోలేదు. మహిళా నేత నుంచీ తీవ్ర ఆరోపణ రావడంతో వరదసహాయక చర్యల్లో నిమగ్నమై వున్నా కూడా ఆ అంశంపై దృష్టి సారించారు. ముందస్తు చర్యల్లో భాగంగా సస్పెన్షన్‌కు ఆదేశించిన అధినేత ఆరోపణల గురించి పార్టీపరంగా అంతర్గత విచారణకు ఆదేశించారు. వాస్తవానికి గురువారం ఉదయం నుంచీ సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ఈ అంశం వైరల్ అవుతుండడంతో జిల్లావ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఆత్మరక్షణ ధోరణిలో పడ్డాయి. అంతలోనే అధినేత స్పందించిన తీరు శ్రేణులను తలెత్తుకునేలా చేసింది. నిజానికి ఆరోపణలతో పార్టీ గ్రాఫ్ తగ్గాల్సిన పరిస్థితుల్లో అధినేత నిర్ణయం సామాన్య జనంలో కూడా పార్టీ ఇమేజిని పెంచింది.

**అజ్ఞాతంలోకి ఎమ్మెల్యే ఆదిమూలం**

తెలుగు మహిళ నేత ఆరోపణల వ్యవహారంలో ముందస్తు సమాచారం వుందో లేదో గానీ బుధవారం రాత్రి నుంచే ఎమ్మెల్యే ఆదిమూలం అజ్ఞాతంలోకి వెళ్ళినట్టు సమాచారం. సాధారణంగా ఎమ్మెల్యే కదలికలు, పాల్గొనే కార్యక్రమాల గురించి నియోజకవర్గవ్యాప్తంగా ముఖ్య నాయకులందరికీ సమాచారం వుంటుంది. కానీ గురువారం ఉదయం నుంచీ ఆయన ఆచూకీ ఎవరికీ తెలియలేదు.పుత్తూరు శివార్లలోని నివాసంలోనూ ఎవరూ అందుబాటులో లేరు. కుటుంబీకులతో పాటు వ్యక్తిగత సిబ్బంది కూడా లేకుండా పోయారు. ఎవరి ఫోన్లూ పనిచేయలేదు. దీంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్ళారన్న ప్రచారం జరిగింది.ఎమ్మెల్యే ఒక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధితో మాత్రం ఫోన్‌లో మాట్లాడి తనపై కుట్ర జరిగిందంటూ వివరణ ఇచ్చారు.తనకేమీ తెలియదని, తనపై కుట్ర జరిగిందని ఆరోపించారు. ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేశారని, తాను తప్పు చేయలేదని ఎక్కడైనా ప్రమాణానికి సిద్ధమని స్పష్టం చేశారు. తన బిడ్డల సాక్షిగా ఆమె తెలుగు మహిళా నాయకురాలిగా మాత్రమే తెలుసునని, ఇతర పరిచయాలు లేవన్నారు. ఇటీవలి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన రమేషబాబుతో పాటు పార్టీలోని మునుస్వామి యాదవ్, గిరిబాబు, బాలరాజు తదితర నాయకులు పన్నిన కుట్రగా ఆరోపించారు. అయితే ఆచరణలో ఎవరికీ అందుబాటులో లేకుండా అజ్ఞాతంలోకి వెళ్ళిపోవడంతో ఆయన వాదన బలహీనంగా మారింది. సాయంత్రానికి కుటుంబీకులు అందుబాటులోకి వచ్చారు. ఎమ్మెల్యేకి ఆరోగ్యం బాగాలేనందున చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారని వ్యక్తిగత సిబ్బంది వెల్లడించారు. అంతకుమించి ఏ ఆస్పత్రి అన్న విషయం కూడా చెప్పలేదు. ఆ తర్వాత కుమార్తెలు, అల్లుడు కూడా ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఎప్పుడో జరిగినట్లున్న వీడియోను ఇప్పుడు ఎందుకు విడుదల చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. కూతురు వయసున్న ఆమె అరోపణలు చేయడం వెనుక కొంతమంది టీడీపీ, వైసీపీ నాయకులున్నారని, వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు.కాగా ఎమ్మెల్యే సొంత మండలమైన బీముని చెరువులో మహిళలు ఆదిమూలానికి మద్దతు తెలిపారు.ఆదిమూలంపై ఆరోపణల వెనుక మాజీ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. ఎమ్మెల్యే పై ఆరోపణలు చేసిన మహిళ దిష్టిబొమ్మను దహనం చేశారు.

**తొలుత వ్యతిరేకించి... తర్వాత సమర్థించి** ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన తెలుగు మహిళ నాయకురాలు గత ఎన్నికల్లో ఆయనకు టికెట్ ఇవ్వడాన్ని వ్యతిరేకించారు.టీడీపీ టికెట్ డాక్టర్ హెలెన్‌కు కాకుండా ఆదిమూలానికి ప్రకటించడంతో నిరసించిన ఆమె తర్వాత సమర్థించారు. తీరా ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేయలేదని ఆదిమూలం నుంచే విమర్శలు ఎదుర్కొన్నారు. ఫలితాల తర్వాత ఎమ్మెల్యే వెంట నడిచారు. మూడు నెలలు కూడా గడవకనే అదే ఎమ్మెల్యే మీద లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. నాలుగైదు నెలల్లోనే పలు మలుపులు తిరిగిన ఈ వ్యవహారంలో కేంద్ర బిందువుగా మారిన ఆమెది కేవీబీపురం మండలం. 2020లో అప్పటి సత్యవేడు టీడీపీ ఇంఛార్జి జేడీ రాజశేఖర్ అనుచరురాలిగా రాజకీయాల్లోకి వచ్చిన ఆమె తర్వాత డాక్టర్ హెలెన్ వర్గంలో చేరారు.ఆదిమూలానికి టికెట్ ప్రకటించాక ఆయన తరపున ప్రచారం చేశారు.ఎన్నికల ఫలితాల తర్వాత ఎమ్మెల్యే వెంట కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చివరగా వారం కిందట కేవీబీపురంలో ఎమ్మెల్యే పాల్గొన్న కార్యక్రమానికి ఆమె గైర్హాజరయ్యారు. ఇలా వీరి రాజకీయ సంబంధాలు అనేక మలుపులు తిరిగాయి. ఈ నేపథ్యంలో ఆమె గురువారం అకస్మాత్తుగా హైదరాబాదులో మీడియా ఎదుట ఎమ్మెల్యేపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేయడం కలకలం రేపింది.ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయ చరిత్రలో ఓ ఎమ్మెల్యే లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొనడం, పార్టీ నుంచీ సస్పెండ్ కావడం ఇదే తొలిసారి. ఈ ఘటన జిల్లాకు తలవంపులుగా మారిందనే చెప్పాలి.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే .

నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్) :విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు రుద్రవరంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బరాయుడు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్నారు. రుద్రవరం ఆదర్శ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూరిబా పాఠశాలతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తినే పవిత్ర కార్యంగా భావించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. సమాజ సేవకులుగా నవభారత ప్రగతిశీల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన రూపశిల్పులుగా విద్యార్థులను రూపొందిస్తున్నది ఉపాధ్యాయులేనని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ బృందానికి పాటలు పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు అందరు కలిసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రుద్రవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవిష్యత్తులో విద్య ఎంత ఉపయోగం విద్యలో పట్టు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఎంతటి ఘనవిజయాలు సాధిస్తారో విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృత కార్యక్రమాలు క్రీడా పోటీలు విద్యాపరమైన గీతాలాపనలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమాలలో ఆదర్శ పాఠశాల వయసు ప్రిన్సిపల్ సురేష్ కుమార్ కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి తోపాటు ఆయా పాఠశాలల కమిటీ చైర్మన్ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మేమున్నాం..అండగా!

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 5: రాజమహేంద్రవరం నుంచి విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలకు జిల్లా యంత్రాంగం ఉదయం అల్పాహారం 27,500 ప్యాకెట్లను పంపించారు. ఉదయం 14 వాహనాల్లో ఫుడ్ ప్యాకె ట్లు, 50 వేల వాటర్ ప్యాకెట్లను పంపించినట్టు కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. 55 వాహనాలలో బియ్యం, ఆహార పదార్థాలు, పాలు, బిస్కెట్లు, రస్కులు, తాగునీరు పంపించారు.మధ్యాహ్నం భోజనాలకు 8 వాహనాల ద్వారా 23 వేల ఫుడ్ ప్యాకెట్లు పంపామని తెలిపారు. రాత్రి భోజనాలకు జిల్లా నుంచి 10 వాహనాల్లో 34,500 ఫుడ్ ప్యాకెట్లు , 17 వేల వాటర్ బాటిల్స్,35 వేల బిస్కెట్ ప్యాకెట్లు ,20 వేల క్యాండిల్స్, 20 వేల అగ్గిపెట్టేలు పంపించినట్టు చెప్పా రు. సీఎం చంద్రబాబు పిలుపుమేరకు జిల్లా నుంచి 4500 క్వింటాళ్ల బియ్యాన్ని బాధితులకు పంపించామని తెలిపా రు.18 వేల బియ్యం బస్తాలను ఒక్కొక్కకి 25 కేజీల బస్తాలను 23 వాహనాల్లో విజయవాడ పంపించామన్నారు.

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి రూ.5 లక్షల విరాళం**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ రూ.5 లక్షల విరాళం ఇచ్చారు. టీడీపీ జాతీ యప్రధాన కార్యదర్శి,మంత్రి నారా లోకేశ్‌ను గురువారం కలిసి రూ.5 లక్షల చెక్కు అందజేశారు. ఎమ్మెల్యే వాసును లోకేశ్ అభినందించారు. ఆదిరెడ్డి వాసుతో పాటు అమలాపురం ఎంపీ గంటి హరీష్ ఉన్నారు.

**నిడదవోలు ఎఫ్‌సీఐ గొడౌన్ నుంచి..**

నిడదవోలు, సెప్టెంబరు 5 : నిడదవోలు ఫుడ్ కార్పో రేషన్ ఆఫ్ ఇండియా నుంచి విజయవాడ వరద బాధిత కుటుంబాలకు గురువారం బియ్యం లారీని పం పా రు. సీఎం చంద్రబాబు నాయుడు విజయ వాడ వర ద బాధితులకు ఒక్కో కుంటుంబానికి 25 కేజీల బి య్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో గురు వారం లారీని జేసీ చిన్నరాముడు పంపారు.

**ఖైదీల పెద్ద మనసు..**

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 5(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం కేంద్ర కారాగార ఖైదీలు మరోసారి తమ పెద్ద మనసు చాటుకున్నారు. జైలు పర్యవేక్షణాధికారి ఎస్.రాహుల్ నేతృత్వంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం 25వేల టమాటా బాత్ ప్యాకెట్లను సిద్ధం చేసి గురువారం తెల్లవారుజామున విజయవాడకు పంపిం చారు. రాహుల్ మాట్లాడుతూ ఖైదీలే శ్రమించి స్వయంగా తయారు చేసిన టమాటా బాత్‌ని 300 గ్రాముల చొప్పున పొట్లాలుగా ప్యాక్ చేసి పంపారన్నారు.తమకు బాధితులను ఆదుకొనే అవకాశం ఇచ్చిన కలెక్టర్ ప్రశాంతి, జైళ్ల శాఖ డీజీ కుమార్‌విశ్వజిత్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

**సీఎం సహాయనిధికి రూ.5 లక్షల చెక్ లోకేశ్‌కి అందజేస్తున్న రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



## ఎర్రచందనం రూటు మారింది!



**ఎర్రచందనంతో పట్టుబడ్డ లారీ**

తడ, సెప్టెంబరు 5 : చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై పట్టపగలు ఎర్రచందనం స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. చెన్నై నుంచి ఎర్రచందనం అక్రమంగా రవాణా జరుగుతుందన్న సమాచారం జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులకు అందింది.సీఐ సురేషకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓ బృందం జాతీయ రహదారిపై నిఘాపెట్టింది.గురువారం మధ్యాహ్నం సమయంలో చెన్నై నుంచి తడ వైపు ఓ వేగనార్ కారు ముందు వెళ్తుండగా దాని వెనుకనే ఒక ఐసర్ కంటైనర్ లారీ వెళ్తుండటాన్ని గుర్తించి టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెంట పడ్డారు.వేగంగా వెళ్తున్న లారీని, కారును తడ మండలం బోడిలింగాలపాడు మలుపు దాటిన తరువాత టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ముందుగా కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు.లారీలోని డ్రైవర్‌ను, క్లీనర్‌ను అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. కంటైనర్ లారీలో ముందుపక్క అట్ట బాక్స్‌లు వెనుక ఎర్రచందనం దుంగలు ఉండటం గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇచ్చి అప్పటికప్పుడు అక్కడికక్కడే

పంచనామా నిర్వహించారు. సుమారు 140 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని నిమిషాల వ్యవధిలోనే అక్కడ నుంచి ఆ వాహనాలను, స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్కడ నుంచి తరలించుకువెళ్లారు. దీనిపై సీఐ సురేషకుమార్‌రెడ్డిని వివరాల కోసం ప్రశ్నించగా ఆయన వివరాలు తెలిపేందుకు నిరాకరించారు.

**చెన్నై వదిలి గౌహతికి వెళ్లడమా...?**

చైనా, జపాన్ దేశాల్లో విపరీతమైన డిమాండ్ వున్న ఎర్రచందనాన్ని దశాబ్దాలుగా చెన్నైకి తరలించి అక్కడినుంచి ఇతర దేశాలకు స్మగ్లింగ్ చేస్తుంటారు.అయితే గురువారం పట్టుబడ్డ ఎర్రచందనం చెన్నై వదిలి గౌహతికి వెళ్లడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చైనా, జపాన్‌కే కాకుండా ఏ దేశానికి రవాణా అవుతోందా అని ఆరా తీస్తున్నారు.



# వార్షిక రుణ ప్రణాళిక కింద 12,828 కోట్లు

## -పంట రుణాలకు సంబంధించి 5,366 కోట్ల రుణాల లక్ష్యం
## -రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్

నంద్యాల జిల్లాలో జిల్లాలో 2024 25 వార్షిక రుణాల ప్రణాళిక కింద వివిధ బ్యాంకుల ద్వారా 12,828 కోట్లు రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన బ్యాంకర్ల సమన్వయ సమావేశం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ పి నరసింహారావు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగప్రవీణ్, డిసిసి బ్యాంక్ సీఈవో విజయ్ కుమార్, ఎల్ డి ఎం రవీంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళిక కింద 12,828 కోట్లు కేటాయించామని ఇందుకు సంబంధించి బ్యాంకులవారీగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని బ్యాంకర్లను సూచించారు. ప్రధానంగా వ్యవసాయ రంగానికి 5,366 కోట్లు, టర్మ్ లోన్లకు 2,503 కోట్లు, చిన్న, మధ్యతర పరిశ్రమలకు 1400 కోట్లు, గృహ నిర్మాణాలకు 567 కోట్లు, ప్రాధాన్యత రంగాలకు 394 కోట్లు ఇతర ప్రాధాన్యతర రంగాలకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించేందుకు బ్యాంకర్లు సహకరించాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. అలాగే టిడ్కో కింద లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించామని మరింత చేయూతనిచ్చి రుణాల మంజూరుకు



సహకరించాలని బ్యాంకర్లను సూచించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద నిర్దేశించిన రుణాలను మంజూరు చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు రుణాల కింద 130 కోట్లు మంజూరు చేశారని దాదాపు 30 వేల మంది కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలన్నారు. ఆర్వోఎఫ్ఆర్ కింద సాగు చేసుకుంటున్న రైతులకు కూడా రుణాలు మంజూరు చేయాలన్నారు. లబ్ధిదారులను బ్యాంకుల చుట్టూ తిప్పుకొని వారి సహనాన్ని పరీక్షించకుండా అవసరమైన రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. మన జిల్లాలో అధిక వనరులు ఉన్నప్పటికీ రాష్ట్రంలో నంద్యాల జిల్లా 20వ స్థానంలో ఉందని ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకొని ప్రతి ఏడాది 15% వృద్ధిరేటుతో ముందుకు వెళ్లాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ జిల్లా స్థాయిలోని వనరులను ప్రమోట్ చేస్తూ నిరుపేదల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో జనాభాకు తగ్గట్టు బ్యాంకులు, ఏటీఎంలు లేవని వాటిని పెంచేందుకు బ్యాంకర్లు ప్రతిపాదనలు పంపాలన్నారు. విద్యా విషయక అడ్వాన్సులు తక్కువ మొత్తంలో ఇస్తున్నారని విదేశాలకు వెళ్లి చదువుకునేందుకు విద్యా రుణాలు అధిక సంఖ్యలో ప్రమోట్ చేయాలని బ్యాంకరులను కోరారు.పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ




ముద్ర లోన్ ల విషయమే తెలియదని బ్యాంకర్లు చెప్తున్నారని ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ముద్ర లోన్లను నిరుపేదలందరికీ ఇవ్వాలన్నారు. నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంతో పాటు వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు రుణాలు రిషెడ్యూల్ చేస్తూ

కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, పరిశ్రమల జిఎం శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష్ణ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థి దశ నుంచే మొక్కల సంరక్షణ అలవాటు కావాలి




**కలికిరి, సెప్టెంబర్తు 5:** విద్యార్థులు చదువుకునే దశ నుంచే మొక్కలు నాటి పరిరక్షించడం అలవ ర్చుకోవాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సూచించారు. స్థానిక నల్లారి అమరనాథ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ కళా శాల, బాలుర ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వనమహోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హైస్కూల్లో ఓపెన ఆడిటోరియం ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తికి ఆయన సాను కూలంగా స్పందించారు. సోమల మార్గంలో విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించేం దుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం రెండు విద్యా సంస్థల ఆవరణల్లో ఆ యన మొక్కలు నాటారు. కలికిరి సర్పంచ యల్లయ్య, జనసేన ఇనచార్జిలు దినేష్, అస్లాం, నాయకులు నిజాముద్దీన, రెడ్డివారి యోగేష్ రెడ్డి, రమేష్ చెట్టి, రెడ్డెప్ప రెడ్డి, సతీష్‌కుమార్ రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వైజాగ్ బాషా, మధు, రాజేష్, గోపి పాల్గొన్నారు.

**ఆలయాల భూములను పరిరక్షించాలి**

ఆలయ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి ఆదేశించారు. గురువారం తనను కలుసుకున్న దేవాదాయ శాఖ జిలా అధికారి విశ్వనాథ్, ఎండోమెంట్ అధికారి మంజుల, ఇతర అధికారులతో ఆయన మాట్లాడారు. ఆలయ భూములతోపాటు శ్రీవాణి ట్రస్ట్ నిధులు మం జూరయిన ఆలయాల జాబితాను సమీక్షించారు. నియోజకవర్గంలో ధూప, దీప నైవేద్యం పథకం అమలవుతున్న ఆలయాల వివరాలను పరిశీలిం చారు. ఆలయాలకు ట్రస్టు బోర్డుల నియామ కాలపై అధికారులకు సూచనలిచ్చారు. రెడ్డెమ్మ ఆలయ ఈవో మంజుల, అధికారు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వాహనాలకు కొత్త టెక్నాలజి

## పెట్రోలింగ్ వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు
## నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు వాహనాలకి టెక్నాలజీతో కూడిన జిపిఎస్ లను అమర్చారు.నంద్యాలలో

7 హైవే మొబైల్ వాహనాలకు కి, 22 %ఎశ్రీబవ వాహనాలకి లను అమర్చడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

దీని ద్వారా పోలీస్ సిబ్బంది ఏ ఏరియాలో తిరుగుతున్నారు,మునుపటి రోజులలో ఏ ఏ ఏరియాలో తిరిగారో కచ్చితంగా తెలుసు కోవచ్చు, అలాగే ఏదైనా సంఘటన జరిగితే ఆ స్తలానికి ఎవరు దగ్గర లో ఉన్నారో జిపిఎస్ ద్వారా తెలుసుకొని వారిని ఆ సంఘటన స్తలానికి త్వరగా పంపవచ్చు అన్నారు.పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతున్నారా,లేక ఒకేచోట విశ్రాంతి తీసుకుంటున్నారా తెలుసుకొని వారిని అలర్ట్ చేయుటకు ఈ జిపిఎస్ ఉపయోగపడుతుందన్నారు. పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుటలో నిర్లక్ష్యం వహిస్తున్నారా,జాగ్రత్త గా తిరుగుతున్నారా,ఏ ఏరియాలో ఉన్నారు,ఎంత వేగంతో వెళ్తున్నారు,సంఘటనా



స్తలానికి ఇంకా ఎంత సేపటికి వెళ్లొచ్చు అని తెలుసుకోవచ్చున్నారు.రాష్టం లోనే మొదటి సారిగా బ్లూ వాహనాలకు జిపిఎస్ అమర్చి నేరాలను నియంత్రణ చేయడం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అలాగే హైవే మొబైల్ వాహనాల డ్రైవర్లకు కి, బ్లూ కట్ వాహనాల డ్రైవర్లతో ప్రత్యేకంగా సమావేశం జరిపి నేరాల నియంత్రణలో ముఖ్య పాత్ర పోసించిన వారికి రివార్డులు, అలసత్వం వహించిన వారికి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాము అని తెలిపారు.



# వర్షాలకు 22 వేల ఎకరాల్లో పంట నష్టం



**తుంగతుర్తి, సెప్టెంబరు 5 :** వర్షాలు, వరదలకు జిల్లాలో 22,194 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గురువారం మండలకేంద్రంలోని పలు ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి, మాట్లాడారు. జిల్లాలో ఇప్పటికే తమశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం 18,696 ఎకరాల్లో వరి, 3,000 ఎకరాల్లో పత్తి, 38 ఎకరాల్లో కంది, 460 ఎకరాల్లో మిర్చి పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. 11,950 ఎకరాల్లో వరదలతో ఇసుక మేట వేసిందన్నారు. పంట నష్టం గురించి సేకరించిన వివరాలను ప్రభుత్వానికి నివేదికలు సమర్పిస్తామన్నారు. జిల్లాలో చాలా మండలాల్లో రుణమాఫీ కాలేదని రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రుణమాఫీ కాని రైతుల ఆధార్ నెంబర్‌తో పాటు కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం ఫొటోమ్యాపింగ్ చేసి ఆనలైనలో నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రక్రియను ఈ నెల 12వ తేదీలోపు పూర్తిచేస్తామన్నారు. ఇప్పటి వరకు మూడు దశల్లో 1,00,545 మంది రైతులకు మొత్తం రూ.838.69 కోట్ల మేర రుణమాఫీ జరిగిందన్నారు. జిల్లాలో రెండున్నర లక్షలకు పైగా రైతులు ఉన్నారని తెలిపారు. సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ పాల్గొన్నారు.

# విజయవాడకు రాయచోటి మున్సిపల్ సిబ్బంది

## జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న లక్ష్మిప్రసాద్‌రెడ్డి




**రాయచోటిటౌన్, సెప్టెంబరు 5:** విజయవాడ వరదలో చిక్కుకున్న ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆయన సోదరుడు లక్ష్మిప్రసాద్‌రెడ్డి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి రాయచోటి మున్సిపల్ సిబ్బందిని విజయవాడకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడను వరదలు చుట్టుముట్టడంతో అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ విధితమేనన్నారు. ఇందులో భాగంగానే మంత్రి రాంప్రసాద్‌రెడ్డి విజయవాడ ప్రజల కోసం ఆహార పొట్లాలతో పాటు పండ్లు, తాగునీరు పంపిణీ చేశారన్నారు. ప్రతిఒక్కరూ మానవత్వంతో తమవంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశ్యంతోనే రాయచోటి నుంచి మున్సిపల్ సిబ్బందిని అక్కడికి పంపిస్తున్నట్లు తెలిపారు.

## పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ( మెప్మా) మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో లో పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం పై పట్టణ స్తాయి లో అవగాహన కార్యక్రమం




ఈ రోజు నంద్యాల పట్టణ పరిధిలో మెప్మా మునిసిపాలిటి స్థాయి లో పౌష్టికాహార మాసోత్సవాల పై మెప్మా అర్ పి లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా రాష్ట్ర మహిళా రక్షణ కమిటీ సభ్యులు, శ్రీమతి రుకియా బేగం గారు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి నిర్మల గారు, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి గారు, %జణూూ% అర్బన్ చంద్రకళ గారు హాజరు కావడం అయినది.ఈ కార్యక్రమం గురించి శ్రీమతి నిర్మల, ప్రాజెక్టు డైరెక్టర్, స్త్రీ సంక్షేమ శాఖ వారు మాట్లాడుతూ తక్కువ ధరలలో ఎక్కువ పోషక విలువలు ఉండే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు, పాలు, సాంప్రదాయ ఆహార పదార్థాల వలన వచ్చే పోషక విలువలపై అవగాహన కల్పించడం అయినది. తల్లిపాల ఆవశ్యకత, జంక్ ఫుడ్ ల వలన ఉత్పన్నమయ్యే అనారోగ్యాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురుంచి వివరించడం అయినది.

ఈ కార్యక్రమం కు ముఖ్య అతిది గా హాజరు అయిన శ్రీమతి రుకియా బేగం రాష్ట్ర మహిళా రక్షణ కమిటీ సభ్యులు వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టం పై అవగాహన, వాటి వలన కలిగే నష్టాలు గురుంచి వివరించారు. అదే విధంగా సమాజం లో మహిళల పై జరిగే అఘాయిత్యాలు గురుంచి వివరించారు.ఎక్కడ ఇటువంటివి జరిగిన ధైర్యంగా కమిటీ దృష్టికి తీసుకొని రావాలని మహిళలుకు పిలుపునిచ్చారు.

మెప్మా సిటీ మిషన్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి వారు మాట్లాడుతూ ఈ నెలలో జరిగే అన్ని సంఘాలు, సమాఖ్య లు మరియు పట్టణ సమాఖ్య ల మీటింగ్ లో అజెండా గా పౌష్టికాహారం, బాల్య వివాహాలు, మహిళల పై జరిగే అఘాయిత్యాలు గురించి చర్చించి ప్రతి ఒక్క సభ్యురాలికి అవగాహన కల్పించాలని తెలియ చేయడం అయినది. ఈ కార్యక్రమం లో మెప్మా సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, పట్టణ పరిధి లోని అర్ పీ లు అందరూ పాల్గొన్నారు.



# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

## -రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించండి
## -ఆసుపత్రికి అవసరమైన పరికరాలను
## -రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05, (రిపబ్లిక్ న్యూస్) :** :ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలు సమకూరుస్తామని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు. గురువారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని కాన్ఫరెన్స్ హాల్లో మంత్రి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, వైద్యశాలలోని వివిధ విభాగాల అధిపతులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ సర్వజన వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు అవసరమైన పరికరాల ఏర్పాటుకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులనుండి వినియోగించుకోవాలని సూచించారు. గత రెండు సంవత్సరాల నుండి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరగలేదని ఇప్పటినుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించి అవసరమైన పరికరాలు, వైద్య సిబ్బంది తదితర అంశాలపై చర్చించి అవసరమైన నిధులు సమకూర్చుకొని అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గతంలో పెండింగ్ ఉన్న ఎలక్ట్రికల్, ప్లంబరింగ్, స్టేషనరీ, సిసి కెమెరాల ఏర్పాటు తదితర బిల్లులకు సంబంధించిన నిధులను ఆమోదించామన్నారు. ఆసుపత్రికి అవసరమైన తాగునీటి సౌకర్యాన్ని అమృత స్కీం కింద ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ కమిషనర్ చర్చిస్తామని తెలిపారు. అగ్ని ప్రమాదాలకు సంబంధించిన పరికరాలు, స్వచ్ఛ సుగం శానిటేషన్ కింద టాయిలెట్లు ఏర్పాటుకు అంగీకరించినట్లు మంత్రి తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జన ఔషధ కేంద్ర ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ సర్వజన వైద్యశాలలో ఉన్న వసతులను మరింత పటిష్టం చేసుకుని వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఆస్పత్రిలో నీటి కొరత లేకుండా మున్సిపల్ అధికారుల సమన్వయంతో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటి ఏర్పాటు చేసుకొని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. హాస్పిటల్ కు అన్ని విధాల సపోర్టు ఇచ్చి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ప్రతిరోజు 1000 నుండి 1200 మంది నిరుపేదలు వైద్యం కోసం వస్తుంటారని వారందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు.పార్లమెంటు సభ్యులు బైరెడ్డి





శబరి మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ సేవలకు సంబంధించిన అవసరమైన అత్యవసర పరికరాలను ఎంపీ నిధుల నుండి ఏర్పాటు చేస్తామన్నారు. ఆస్పత్రి అభివృద్ధికి అన్ని విధాలా సహకరించి వైద్య వృత్తికి అన్ని విధాల న్యాయం చేసి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యాధికారులను



కోరారు. గతంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు వైద్యం కరువైందని ఆసుపత్రికి అవసరమైన సిటీ స్కాన్, ఎంఆర్ఐ, బెడ్ స్కాన్ కు మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. మురుగునీటి నిలువ,

పిచ్చి మొక్కలు, పందులు, దోమలకు ఆవాసంగా అపరిశుభ్రతకు నిలయంగా జిల్లా స్థాయి ఆసుపత్రి ఉండడం బాధాకరమని మంచి వాతావరణం ఆసుపత్రి ఆవరణంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ జఫ్రుల, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.




**ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాల ప్రదానం**

నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శారద విద్యాపీఠం పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు భవిరిశెట్టి శ్రీకాంత్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన 5 మంది ఉపాధ్యాయులకు లయన్స్ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాలను శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ పటానికి పూల మాల తో నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి,ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ,పాఠశాల అధ్యక్షులు డాక్టర్ గెలిచి సహదేవుడు, లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్, కోశాధికారి మామిల్ల నాగ రాజు, శారద విద్యా పీఠం ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ పాల్గొన్నారు. విరూపాక్ష రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత విశేషాలను,ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని వివరించారు. డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉన్నదని,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దితే దేశ భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్ ,కోశాధికారి మామిల్ల నాగరాజు, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి , డిస్ట్రిక్ట్ చైర్మన్ లు భవిరిశెట్టి శ్రీకాంత్,కశెట్టి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, సభ్యులు మేడం చంద్రశేఖర్,పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కార గ్రహీతలు:

శారద విద్యా పీఠం పాఠశాల ఉపాధ్యాయులు నారాయణ,ఇసుకపల్లి ఎంపీ యు పి ఆంగ్ల ఉపాధ్యాయురాలు సుజాత, రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హిందీ ఉపాధ్యాయురాలు నజీమా బేగమ్, గోస్పాడు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు మద్దులేటి, శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయురాలు షేక్ బేగం.

పురస్కార్ గ్రహీతలు లయన్స్ క్లబ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. తాము మరింత మెరుగైన ఉపాధ్యాయ సేవలు అందించడానికి ఈ పురస్కారం ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు బవిరిసెట్టి శ్రీకాంత్ సౌజన్యంతో నిర్వహించారు.

# విద్యార్థులకు ఉత్తమ విద్యను బోధించి భావితరానికి బాటలు వేయండి

## సేవా దృక్పథంతో వరద బాధితులను ఆదుకోండి

## రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

## పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యతను వెలికి తీయండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా






**నంద్యాల, సెప్టెంబర్ 05 :-** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉత్తమ విద్యనందిస్తూ వారి భావితరానికి బాటలు వేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఉపాధ్యాయులను సూచించారు. గురువారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నారని.... పిల్లలకు ఉత్తమ విద్యనందిస్తూ వారి భావితరానికి బాటలు వేయాలని టీచర్లకు దిశా నిర్దేశం చేశారు. తాను రాజకీయాల్లో ప్రవేశించడానికి ప్రధాన కారణం గురువులేనని.... వారికి పాదాభివందన కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా దేశానికి ఎన్నో సేవలందించారన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆయన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని మంత్రి తెలిపారు. జిల్లా ప్రజలందరి ఆశీస్సులతో తాను మంత్రిగా, స్పీకర్ గా అనేక పదవులు అలంకరించి జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాజకీయాలు మార్చాలన్న ఉపాధ్యాయ చేతుల్లోనే ఉందని మంత్రి సూచించారు. ప్రస్తుతం రాష్ట్రం భారీ వర్షాలు, వరదల వల్ల క్లిష్ట పరిస్థితుల్లో ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రివర్గం రాత్రింబవళ్లు శ్రమిస్తూ వరద బాధితులను ఆదుకుంటున్నారన్నారు. సేవా దృక్పథంతో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు వచ్చి విరాళాలు ప్రకటిస్తున్నారని మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయ సంఘాలు అందరూ కూడా ఒకరోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించినందుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ప్రముఖులు, దాతలు ముందుకొచ్చి వరద బాధితులను ఆదుకోవాలని మంత్రి సూచించారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పిల్లలకు మంచి విద్యతోపాటు పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యతను వెలికితీస్తూ నచ్చిన రంగంలో స్థిరపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సమాజ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉందని చదువుతోపాటు వినయం, విధేయత, సంస్కారం తదితర సుగుణాల మానవతా విలువలు కూడా నేర్పించాలన్నారు. ఎంపిక చేసిన వారే ఉత్తమ ఉపాధ్యాయులు కాదని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయులేనని ఆమె అభివర్ణిస్తూ వున్న చిన్నపాటి తేడాను సరి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 85% ఉందని తెలిపారని.... ఈ ఏడాది ఖచ్చితంగా శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న పిల్లలను గుర్తించి ఇప్పటినుండే చక్కటి విద్యనందించి ఉత్తీర్ణత వంద ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. పిల్లలకు నేర్పే ప్రతి విషయం గురువులు, తల్లిదండ్రుల నుండి నేర్చుకుంటారని భగవద్గీత శ్లోకం ద్వారా స్పష్టంగా వివరిస్తూ... ఆకాశాన్ని హద్దుగా చేసుకొని ఏమేర అవకాశం ఉందో ఆ మేర విద్యనభ్యసించేందుకు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇంటర్, డిగ్రీ తర్వాత చాలామంది పిల్లలు చదువు ముగించి సెల్ ఫోన్ కు బానిస కాకుండా ఏదో ఒక రంగంలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నిరుద్యోగం, బాల్యవివాహాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వీటిని నియంత్రించేందుకు తల్లిదండ్రులు, యువతలో మార్పులు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తోందని ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తీర్ణత శాతాన్ని, విద్యార్థుల్లో నైతిక విలువలను పెంచాలన్నారు. తాను కూడా జిల్లా పరిషత్, రెసిడెన్షియల్, ఏపీఆర్జేసీ స్కూళ్లలో చదివే కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం గల ఉపాధ్యాయులున్నారని... విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఉపాధ్యాయుడు తనదైన శైలిలో పిల్లలకు ఉత్తమ బోధన అందించి పిల్లల్లో వన్నె తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ హితబోధ చేశారు.

శాంతిరాం విద్యాసంస్థల డైరెక్టర్ శివరాం, డీఈవో సుధాకర్ రెడ్డి తదితరులు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అభినందనలు తెలుపుతూ ఉత్తమ బోధనపై సూచనలిచ్చారు. అనంతరం గుర్తించి ఎంపిక చేసిన 59 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి, జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జిల్లాలోని ఉపవిద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు ఉచితంగా నిత్యావసరాల పంపిణీ

## రేషన్ కార్డు లేనివారికి ఆధార్ కార్డు ద్వారా పంపిణీ

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు

వరద ముంపు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం నుంచి ఉచితంగా నిత్యావసర సరుకులు పంపిణీకి అన్ని ఏర్పాట్లూ చేశామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు. 25 కిలోలు బియ్యంతోపాటుగా లీటరు పామాయిల్, కేజీ పంచదార, కేజీ పప్పు, 2 కేజీలు ఉల్లి పాయలు, 2 కేజీలు బంగాళా దుంపలు అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ-పోస్ మిషన్ ద్వారా సరుకులు పంపిణీ జరుగుతుందన్నారు. 2 లక్షల మందికి సరుకులు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. రేషన్ కార్డులు లేనివారికి ఆధార్ కార్డులు ద్వారాగానీ తంబ్ ఇంప్రెషన్ ద్వారాగానీ పంపిణీ చేయాలని అధికారులకి ఆదేశాలు ఇచ్చామని స్పష్టం చేశారు. గ్యాస్ కంపెనీలు కూడా సేవలందించేందుకు ముందుకు వచ్చాయన్నారు. ముంపు ప్రాంతాల్లో 12 సర్వీస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

నేటి నుంచి సబ్సిడీ ధరలతో కూరగాయలు విక్రయాలు మొదలయ్యాయి అన్నారు.

విజయవాడలో వచ్చిన ఇటువంటి విపత్తు ఎప్పుడూ చూడలేదనీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో సహాయక చర్యలు పకడ్బందీగా జరుగుతున్నాయని తెలిపారు.

# శ్రీ గురు రాజ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

## ఉత్తమ విద్యార్థులను తయారు చేసే సత్తా ఉపాధ్యాయులకే ఉంటుంది.






**నంద్యాల, 5, సెప్టెంబర్, (రిపబ్లిక్ న్యూస్) ::** నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి, శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ జి రవికృష్ణ, శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు పి మౌలాలి రెడ్డి, పి. షేక్షావలి రెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. దేశ సమగ్రాభివృద్ధికి తోడ్పాటు ఇచ్చే విద్యార్థులను తయారు చేసే శక్తి ఉపాధ్యాయులకే ఉంటుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఒక విద్యార్థి ఉన్నత స్థాయిలో ఉన్నాడంటే అది ఒక ఉపాధ్యాయునితోనే సాధ్యమవుతుందని తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయుడంటే గౌరవం, విలువలు మెండుగా ఉన్నాయని అందుకే వారిని గురువు అంటారని గుర్తు చేశారు. ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ అనంతరం గురురాజ పాఠశాలలో విద్యార్థులకు మంచి భోధన అందించి ఉత్తమ విద్యార్థులుగా తయారుచేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాల పోటీలు నిర్వహించగా విజేతలైన ఉపాధ్యాయులకు అతిథులు బహుమతులు అందజేశారు.



# వామ్మో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రా అనే భయం పేద రోగుల్లో పోగొట్టాలి.

## గత వైసీపీ పాలనలో పేదలకు వైద్యం దూరం చేశారు.

## ఎంపీ నిధులతో ఆసుపత్రి లో మౌళిక వసతులు కల్పిస్తా

## కొందరు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై అసహనం వ్యక్తం చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



వామ్మో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రా, అక్కడికి వెళ్ళితే సస్తాం అనే పేదరోగుల్లోని భయాన్ని డాక్టర్లు తొలగించాలని, కొందరు ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం, నిర్వాహకం వల్ల వైద్యులందరికి చెడ్డపేరు వస్తోందని, వారి పద్ధతి మార్చుకొని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులందరికి మంచి వైద్యం అందించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

గురువారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధ్యక్షతన జరిగింది.

రాష్ట్ర న్యాయశాఖ, మైనారటి వెల్ఫేర్ శాఖ మంత్రి ఎన్. ఎం. డి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు, వైద్యులు పాల్గొన్న ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆసుపత్రిలో కొందరు వైద్యుల నిర్లక్ష్యం, నిర్వాహకంపై ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు.

వైద్యులు దేవుడుతో సమానమని, ఎక్కువ మంది నిరుపేదలే వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికే వస్తారని, వారికీ మెరుగైన వైద్యం అందకపోతే ఎలా అని ఆమె ప్రశ్నించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వైద్యం అందించిన తర్వాత మందులు కూడా ఉచితంగా అందించాలని ఆదేశాలు ఉన్నా కొందరు డాక్టర్లు సిటీ స్కాన్, మందులు బయటకు రాయడమేంటని ఎంపీ శబరి నిలధీశారు.

గత వైసీపీ పాలనలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు వైద్యం కరువైందని, ఆ నాటి సీఎం జగన్మోహన్ రెడ్డి నంద్యాలకు వచ్చినప్పుడు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి సిటీ స్కాన్, %వీ=×%, బెడ్ స్కాన్ లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి గాలికి వదిలేచాడని ఎంపీ శబరి విమర్శించారు. గత వైసీపీ ప్రజా ప్రతినిధులు ఆసుపత్రిలో తమ వారికీ ఆదాయం వచ్చే పనులు చేసి పేదరోగులకు మంచి వైద్యం అందించలేకపోయారని విమర్శించారు.

సులబ్ కాంప్లెక్స్ మధ్యలో ఆగిపోవడం వల్ల రోగులు, వారి బంధువులు ఆసుపత్రికి వచ్చి ఎన్నో కష్టాలు పడుతున్నారని వాటి నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కోరారు.

మురుగునీటి నిల్వ, పిచ్చి మొక్కలు, పందులు, దోమలకు ఆవాసంగా, అపరిశుభ్రతకు నిలయంగా నంద్యాల జిల్లా స్థాయి ఆసుపత్రి ఉండడం బాధేస్తోందని, వెంటనే సమస్య పరిస్కారం చేయాలని, మంచి వాతావరణం ఆసుపత్రి ఆవరణలో ఉండేలా చర్యలు తీసుకోవాలి, తక్షణమే తాగునీటి వసతి, శాశ్వత నీటి వసతి ప్రభుత్వ ఆసుపత్రికి కల్పించేందుకు మంత్రి %చీవీణ% ఫరూక్, జిల్లా కలెక్టర్ ద్వారా చేస్తామని ఎంపీ శబరి చెప్పారు.

టీడీపీ పాలన, మంత్రి %చీవీణ% ఫరూక్ ప్రత్యేక కృషి వల్ల నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల నుంచి 300 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ అయిందని, ప్రస్తుతం 500 పడకల ఆసుపత్రిగా మంత్రి ఫరూక్ నాయకత్వంలో అప్ గ్రేడ్ కావడం సంతోషంగా ఉందన్నారు.

ఆసుపత్రి అప్ గ్రేడ్ అయినట్లుగానే వసతులు కూడా పెరగాలని, కొన్ని విభాగాలకు వైద్యులు కూడా కొత్తగా రావాల్చి ఉందన్నారు. తన ఎంపీ నిధులు కూడా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించి రోగులకు మౌళిక వసతులు కల్పిస్తామని ఎంపీ శబరి హామీ ఇచ్చారు.

# నంద్యాల పోలీస్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 05 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణం నందు గల నంద్యాల త్రీ టౌన్, నంద్యాల టూ టౌన్, నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్లను గురువారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ల నందు గల రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓలకు నైట్ బీట్ సిస్టమ్ను రివ్యూ చేసుకోమని తెలిపారు. క్రైమ్ ప్రోన్ ప్రాంతాల గురించి స్టేషన్ ఎస్హెచ్ఓలతో వాకబు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఆక్టివ్గా ఉండే రౌడీ షీటర్స్ పై నిరంతర నిఘా ఉంచాలని త్రీ టౌన్, వన్ టౌన్, తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓలకు తెలియజేశారు. రాబోయే గణేష్ నిమజ్జనానికి సంబంధించిన కమ్యూనల్ సెన్సిటివ్, రాజకీయ సున్నితమైన ప్రాంతాలు గురించి వారితో చర్చించారు. నిమజ్జనానికి సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సూచించడం జరిగినది. అలాగే నంద్యాల పట్టణం నందు వాహనాల తనిఖీ నిర్వహించి వాహనాల రికార్డులు పరిశీలించారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com